# కరీంనగర్ వార్త

శనివారం 4, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు


## భక్తులకు ఇబ్బందులు కలగకుండా మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2లో...



# డబుల్ ఎంట్రీ ఓట్ల తొలగింపు

ఫోటో సిమిలర్ ఎంట్రీస్ యాప్‌తో గుర్తింపు
కొనసాగుతున్న ప్రక్రియ

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు డబుల్ ఓట్ల నమోదు ఏరివేత కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుంది. ఒకరికి ఒకే ఓటు ఉండాలనే ఉద్దేశ్యంతో డబుల్ ఓట్ల ఏరివేత ముమ్మరంగా జరుగుతుంది. ఒకవైపు నూతన ఓట్ల నమోదు మరో వైపు డబల్ ఓట్ల ఏరివేతలో అధికారులు నిమగ్నమయ్యారు. ఫోటో సిమిలర్ ఎంట్రీస్ యాప్‌తో డబుల్ ఓట్ల నమోదును గుర్తించి ఒకే ఓటు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో పనులు దొరకక ఎంతో మంది ఉపాధి నిమిత్తం పట్టణాలు, నగరాలకు వలస వెళ్లారు. పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటూ అక్కడే ఉండి తిరిగి ఓట్లు పొందారు. దీంతో పిఎస్ఈ (ఫోటో సిమిలర్ ఎంట్రీ ) యాప్ ద్వారా గుర్తించే ప్రక్రియ కొనసాగుతుంది. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి డబల్ ఎంట్రీ ఓట్లను తొలగిస్తున్నారు.

అతిపెద్ద ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటు ఎంతో పవిత్రమైనది. ఓటు అనే ఆయుధంతో పాలకులను ఎన్నుకోవచ్చు. సమయం వచ్చినప్పుడు దింపేయచ్చు. ఐదు సంవత్సరాలకొకసారి జరిగే ఎన్నికల్లో ఓటర్లు ఓటు అనే వజ్రాయుధంతో అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్ణయిస్తారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటు ఎంతో ప్రాధాన్యతను

2 లో..

16 లో..

## వార్త కథనంతో కదిలిన వైద్య బృందాలు




తినుబండరాల దుకాణాల్లో తనిఖీలు శూన్యం..?



2వ పేజీలో...

**రామగిరి, ఫిబ్రవరి౦3, ప్రభాతవార్త:**
మండలంలోని రెండు, మూడు గ్రామాల్లోని పలువురు ప్రజలు పదులసంఖ్యలో ప్రజలు పచ్చకామెర్ల (జాండీస్) భారీన పడుతున్నారని శుక్రవారం వార్త దిన పత్రికలో ప్రముఖంగా రామగిరిలో కామెర్ల కలకలం అనే కథనంను ప్రచురించిన విషయం విధితమే. ఈక్రమంలో పెద్దపల్లి జిల్లా వైద్యాశాఖ అధికారుల ఆదేశాలతో మండలంలోని బేగంపేట్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి ఇల్లుటం ప్రదీప్ పర్యవేక్షణలో ఒక కల్వాచర్ల గ్రామంలోని (కుర్మపల్లిలో) వైద్యాసిబ్బంది 200మందికి సర్వేను నిర్వహించారు. అయితే ఈసర్వేలో 11మంది పచ్చకామెర్ల (జాండీస్) భారీన పడినట్టు గుర్తించారు.

## ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతలు ప్రక్రియ
## సజావుగా జరిగేందుకు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



## ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యం

- ఫ్రెండ్లీ పోలీసింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ - మహిళల రక్షణకు ప్రాధాన్యం

- రామగుండం సిపి రెమా రాజేశ్వరీ

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యంగా పని చేస్తామని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ అన్నారు. శుక్రవారం గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌ను సిపి తనిఖీ చేశారు. టూటౌన్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి, స్టేషన్‌లో మొక్కలు నాటారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి, స్టేషన్ పరిసరాల గురించి సిఐ మారం వేణుగోపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి మాట్లాడుతూ రామగుండం కార్మిక క్షేత్ర ప్రజలు మంచోళ్లని, పని చేయడానికి, నేర్చుకోవడానికి మంచి అవకాశం వచ్చిందని, ఇక్కడ పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.




2లో...

# వార్త కథనంతో కదిలిన వైద్య బృందాలు

**మొదటి పేజీ తరువాయి...**

అయితే ఇటీవలే 9మంది వివిధ ఆసపత్రిలో చికిత్సలు చేయించుకోవడం జరిగిందని, అదే విధంగా మారో ఇద్దరు ప్రసుత్తం పచ్చకామెర్ల (జాండీస్) బారినే ఉన్నట్టు బేగంపేట్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి ఇల్లుటం ప్రదీప్ తెలిపారు. అదే విధంగా తదితర వారి రక్త నమూనాలు సేకరించి పరీక్షలకు పంపించినట్టు, అదే విధంగా ఈసర్వే గ్రామంలో పూర్తిగా కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈఇంటింటా సర్వేను జిల్లా వైద్యాశాఖ అధికారులు జిల్లా పొగ్రాం అధికారి సుధాకర్, జక్కం నరేష్‌లు (ఈపిఐడిఎంఎల్) తనిఖీ చేశారు. గ్రామంలో 5వేలపై జనాభా..సర్వే పూర్తయింది 200మంది...: అయితే మండలంలోని కల్వచర్ల గ్రామంలో సుమారుగా 5వేలపై జనాభా ఉన్నారు. అయితే శుక్రవారం వార్త దిన పత్రికలో ప్రముఖంగా రామగిరిలో కామెర్ల కలకలం అనే కథనంను వైద్యాశాఖ ఆదేశాలతో మండలంలోని వైధ్యాధికారి పర్యవేక్షణలో గ్రామంలో ఉన్న ఏఎన్ఎం, ఆశ వర్కర్లతో 200మందిపై సర్వే నిర్వహించగా 11మందికి వచ్చినట్టు, అందులో 9మందికి రికవర్ అయినట్టు గుర్తించారు. అంటే మిగితా సుమారుగా 4800వేల మందిపై పూర్తిగా సర్వే కాకుండా, పరీక్షలు చేస్తే పదుల సంఖ్యలో పచ్చకామెర్ల (జాండీస్) బారిన పడిన వారు బయటపడుతారని, అదే విధంగా గ్రామంలోని ఇంటింటా కేవలం సర్వేనే కాకుండా పరీక్షలు నిర్వహించాలని గ్రామంలోనే కాకుండా పక్కనున్న గ్రామాల్లో కూడా కొనసాగించాలని పలువురు కోరుతున్నారు.

**తినుబండరాల దుకణాల్లో తనిఖీలు శూన్యం..:** పచ్చకామెర్ల (జాండీస్) ఇది కలుషితనీరు తాగ్రడం, లేదా జంక్‌ఫుడ్, తదితర కాలం చెల్లిన తినుబండరాల వల్ల వస్తుందని పలువురు మేధావులు అంటున్నారు. ఈక్రమంలో ఈదశగా మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలకు అన్ని వసతులతో అభివృద్ధి చెందుతున్న సెంటీనరీకాలనీలో గల కొని దుకణాల్లో లభించే తినుబండారాల్లో నాణ్యతలలోపంతోనా.? పరిశ్రుభతలు పాటించిన దుకణాల్లోని కాలం చెల్లిన, కల్తీ వివిధ తినుబండరాలా.?తో వ్యాపిస్తుందా.? అర్థం కాకపోవడంతో పలువురు ప్రజలు తలలుపట్టుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికి ఒకటి రెండు గ్రామాల్లోని నీరును స్థానికులు.? ఇప్పటికే ల్యాబ్ టెస్టింగ్‌కి పంపించగా, మరి కాలం చెల్లిన తినుబండరాలు ఏదుకాణల్లోనైనా విక్రయింస్తున్నారా. తినుబండారాల్లో నాణ్యతలలోపం ఉన్నదా. సంబంధిత దుకాణాల్లో నాణ్యతు పాటిస్తున్నారా. సంబంధించి ఫుండ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు నిర్వహించి టెస్టులకు పంపించడంలో చర్యలు శూన్యమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైె జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తనీఖీలు నిర్వహించి అనుమానాలున్న తినుబండారాలను టెంస్టింగ్‌కి పంపించాలని కోరుతున్నారు.

**తనిఖీలు చేస్తాం... జిల్లా ఫుండ్‌ఇన్స్పెక్టర్ అనుష:** రామగిరి మండలంలోని వివిధ గ్రామాల్లో పచ్చకామెర్ల (జాండీస్) ప్రబులుతుందని ఈక్రమంలో జంక్‌ఫుడ్ తదితర తినుబండరాలపూ అనుమానాలు వ్యక్తంమైెతున్నాయని దీనిపై వివరణను జిల్లా ఫుండ్ ఇన్స్పెక్టర్ అనుష సంప్రదించగా మండలంలోని వివిధ ఫుడ్‌కి సంబంధించిన దుకాణాల్లో తనిఖీలు చేస్తామని, నాణ్యతలు పాటించకున్న, కాలంచెల్లిన తినబండరాలున్న, దుకాణాల్లో పరిశ్రుభతలు లేకున్న కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి జిల్లా ఇంచార్జీ ఫుండ్ ఇన్స్పెక్టర్ అనుష తెలిపారు.

# డబుల్ ఎంట్రీ ఓట్ల తొలగింపు

**(మొదటి పేజీ తరువాయి..)**

సంతరించుకుంది. బ్యాలెట్ అత్యంత శక్తివంతమైంది. అధిక జనాభా కలిగిన భారతదేశంలో పార్లమెంటరీ తరహా ప్రభుత్వాన్ని అనుసరిస్తున్నాము. చట్టసభలకు సభ్యులను ఓటర్లు ఓట్లు వేసి గెలిపించి పంపుతారు. ఈ నేపధ్యంలో ఓటు శక్తివంతమైన ఆయుధంగా మారింది. అందుకే స్వతంత్ర ప్రతిపత్తి గల ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేశారు. దేశంలో 1950, జనవరి 25న భారత ఎన్నికల సంఘాన్ని స్థాపించారు. ఆ రోజున జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుంటారు. ఐదు సంవత్సరాలకొకసారి ఎన్నికలను ఎన్నికల సంఘమే నిర్వహిస్తుంది. భారత రాజ్యాంగంలోని 324 నిబంధన ప్రకారం భారత ఎన్నికల సంఘం తన విధులను నిర్వహిస్తుంది. ఎన్నికల నిర్వహణతో పాటు ఓటర్ల నమోదు తదితర కార్యక్రమాలను నిర్వహించడం ఎన్నికల సంఘం బాధ్యత. ఓటర్ల నమోదు నిరంతర ప్రక్రియ. 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి దరఖాస్తులు చేస్తారు. బిఎల్‌వోలు విచారణ జరిపి నివేదికలను అధికారులకు సమర్పిస్తారు. అనంతరం ఓటు హక్కును పొందుతున్నారు. ఈ క్రమంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు డబుల్ ఓట్ల నమోదు ఏరివేత కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుంది. ఒకరికి ఒకే ఓటు ఉండాలనే ఉద్దేశ్యంతో డబుల్ ఓట్ల ఏరివేత ముమ్మరంగా జరుగుతుంది. ఒకవైపు నూతన ఓట్ల నమోదు మరో వైపు డబల్ ఓట్ల ఏరివేతలో అధికారులు నిమగ్నమయ్యారు. ఫోటో సిమిలర్ ఎంట్రీస్ యాప్‌తో డబుల్ ఓట్ల నమోదును గుర్తించి ఒకే ఓటు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో పనులు దొరకక ఎంతో మంది ఉపాధి నిమిత్తం పట్టణాలు, నగరాలకు వలస వెళ్లారు. పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటూ అక్కడే ఉండి తిరిగి ఓట్లు పొందారు. దీంతో పిఎస్ఈ (ఫోటో సిమిలర్ ఎంట్రీ)యాప్ ద్వారా గుర్తించే ప్రక్రియ



కొనసాగుతుంది. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి డబల్ ఎంట్రీ ఓట్లను తొలగిస్తున్నారు. ఓటర్లను సంప్రదించి ఎక్కడ ఓటు ఉంచాలో తెలుసుకుని వారి అభిప్రాయం మేరకే నిర్ణయం తీసుకుంటున్నారు. ఓటర్లు ఎక్కడ ఓటు ఉంచమంటే అక్కడే ఉంచి మరో చోట ఉన్న ఓట్లను యాప్ ద్వారా తొలగిస్తున్నారు. రాష్ట్రంలో 2,99,74,919 మంది ఓటర్లు ఉన్నట్లు జనవరి 5న రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ ప్రకటించారు. ఇందులో పురుషులు 1,50,74,919, మహిళలు 1,49,24,718 మంది పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది జరగనున్న శాసనసభ ఎన్నికలు ఈ జాబితాతోనే నిర్వహించనున్నారు. ఓటర్ల నమోదు నిరంతర కార్యక్రమం కావడంతో ఎన్నికల ప్రకటన నాటికి కొత్త ఓటర్లకు కూడా ఓటు హక్కు కల్పించనున్నారు. ఇదిలా ఉండగా ఓటర్ల జాబితా సవరణలో భాగంగా అధికారులు మార్పులు, చేర్పులు చేస్తున్నారు. డబుల్ ఎంట్రీలు తొలగించడంతో పాటు నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ కూడా కొనసాగిస్తున్నారు. అంతే కాకుండా మృతి చెందిన వారి వివరాలు సేకరించి విచారణ జరిపి పేర్లను తొలగిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఎంతమంది ఓటర్లు ఉన్నారో లెక్క చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

# నాయకుల శ్రమదానంతో క్రీడా స్థలం చదును

**వెల్గటూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని క్రీడా స్థలాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ఆధ్వర్యంలో సమిష్టిగా శ్రమదానం చేసి స్థలం శుక్రవారం చదును చేశారు.మండల కేంద్రంలో క్రీడాకారులకు ఆట స్థలం లేకపోవడంతో క్రీడా అభివృద్ధికి జరగడం లేదని పలువురు స్థానిక నాయకులు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆట స్థలం ఏర్పాటుకు కృషి చేశారు.మూర్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ స్థానిక నాయకులతో కలిసి ఆటస్థలంలోని దట్టమైన ముళ్ల పొదలను తొలగించారు.అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్ మాట్లాడుతూ మంత్రి సహాయసహకారంతో ఈ క్రీడా స్థలం క్రీడాకారులకు అందుబాటులోకి రానుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పెద్దూరి హారీక భరత్‌కుమార్,మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రియాజ్,ఏఎంసి డైరెక్టర్ సుధాకర్‌రావు,పార్టీ మండల ఉపాద్యాక్షులు గుండా జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,పట్టణ



అధ్యక్షుడు రంగు తిరుపతి,పర్శ కోటయ్యా,బందెల నర్సయ్యా,ద్యావనపల్లి రాజయ్యా,బండమీది గోపి,పల్లెర్ల సతీష్,కంపెల్లి సాయి,తొగిటి ప్రభాకర్,మంత్రి దేవేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా

# మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాయి...**



**వేములవాడ, ప్రభాతవార్త :** ఈ నెల 17, 18, 19వ తేదీల్లో ధార్మిక క్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వర పుణ్యక్షేత్రంలో నిర్వహించబోయే మహాశివరాత్రి జాతర నేపథ్యంలో ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మున్సిపల్, ఆలయ అధికారులతో కలిసి వేములవాడ గుడి చెరువు ప్రాంగణంలో పర్యటించి, మహాశివరాత్రి జాతర సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ముందుగా కలెక్టర్ గుడి చెరువు ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న తాత్కాలిక టాయిలెట్లను పరిశీలించారు. 50 టాయిలెట్లు, 30 షవర్ బాత్‌లు, 25 దుస్తులు మార్చుకునే గదులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అలాగే 7 మే ఐ హెల్ప్ యూ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మూడు రోజుల పాటు వైభవోపేతంగా నిర్వహించే ఈ మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం లక్ష్మీగణపతి కాంప్లెక్స్ లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో చేపడుతున్న బస్తీ దవాఖాన నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు. పట్టణ ప్రజలు, ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం 13 లక్షల రూపాయలతో ఈ బస్తీ దవాఖానను నిర్మిస్తున్నామని, మహాశివరాత్రి కల్లా బస్తీ దవాఖానా ప్రారంభించేలా చూడాలన్నారు. తదనంతరం బద్దిపోచమ్మ ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులను పరిశీలించారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని ఆలయ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాల, మండల పరిషత్ పాఠశాలల్లో మన బస్తీ–మన బడి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాలికల పాఠశాలలో గ్రీనరీ పెంపొందించేలా చర్యలు చేపట్టాలని, మోడల్ పాఠశాల తీర్చిదిద్దాలన్నారు. ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న మైదానంలో తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి ఆట వస్తువులు సమకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు. మన బస్తీ– మన బడి కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ రాజు, ఆలయ ఈఈ రాజేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**

2023వ సంవత్సరంలో ఎన్నికలు జరుగనున్నాయని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతామని అన్నారు. కమీషనరేట్ పరిధిలో కమ్యూనిటీ, సిసి టివి నేను సైతం కార్యక్రమంలో భాగంగా సిసి కెమరాలు ఏర్పాటు చేశారని, నూతనంగా ఎక్కువ మొత్తంలో సిసి కెమరాలు ఏర్పాటు చేస్తామని, పని చేయని సిసి కెమరాలు పునరుద్ధరిస్తామని అన్నారు. డిజిపి ఆదేశాల మేరకు ఫెయిల్యూర్ సింగ్ అమలు చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ సేవలందిస్తామని అన్నారు. రౌడీ షీటర్లపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి, సీనియర్ సిటిజెన్లను తీసివేయడంతోపాటు కొత్తగా నేరాలు చేసే వ్యక్తులను ఐడెంటిఫై చేసి రౌడీ షీట్ ఓపెన్ చేసేందుకు చర్యలు చేపడుతామని అన్నారు. సైబర్ నేరాలపై, షీ టీం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని అన్నారు. నేరస్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టపరంగా వారిపై కఠిన మైన చర్యలు తీసుకుంటామని అన్నారు. మహిళల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ ముందుండి పని చేస్తారని అన్నారు. బాధితులు ఎవరైనా నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని, లేదంటే తన వద్దకు వచ్చి ఫిర్యాదు చేసిన సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం ఓసిపి 3 వ్యూపాయింట్ సి హెచ్‌పిలను సందర్శించి సింగరేణి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుందిళ్ల గ్రామంలోని లక్షి ్మనర్సింహ స్వామి ఆలయాన్ని సందర్శించి పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏసిపి గిరి ప్రసాద్, ఎస్ఐలు షేక్ మస్తాన్, శ్యాంపటేల్, కళాధర్ రెడ్డి, ఎఎస్ఐ రామలక్ష్మి, కానిస్టేబుల్స్ ప్రవీణ్, ఇమ్రోజ్ తదితరులున్నారు.



# అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుందరెడ్డి**

హుజూరాబాద్, ప్రభాతవార్త :

అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుందరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహశీల్దార్‌కు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... ఇండ్లు లేని అసంఘటిత కార్మికులకు ఇండ్లు, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలన్నారు. సొంత స్థలం ఉన్న అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం



ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు ఇస్తామని హామీని తెలంగాణ ముఖ్యమంత్రి విస్మరించారని తెలిపారు. ఇంటి నిర్మాణం కోసం రూ. 7 లక్షలను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. హుజూరాబాద్‌లో ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు నిర్మించుకున్న పేదలందరికి ఇల్లు నిర్మాణం చేప్టి ఇవ్వాలని కోరారు. ఈ నెల 9న జరిగే ఛలో హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు కుదిరే రమేష్, గుండేటి వాసుదేవ్, చెల్పూరి రాములు, తూముల కుమార్, ఎండి అజ్జు, ప్రతాప శ్రీనివాస్, కొంకట చంద్రయ్య, రామయ్య, లింగాల సంపత్, రాచపల్లి రఘు, కొమ్ముల రవి, తంగెళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి

**- జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత మావురం మల్లికార్జున్ రెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త:



నేటి ఆదునిక కాలంలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకుంటే నాణ్యమైన ఎదుగుదలతో కూడిన పంటలను తీయవచ్చునని జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత మావురం మల్లికార్జున్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని దేశాయిపేట గ్రామంలోని ఆయన సొంత వ్యవసాయ క్షేత్రాన్ని కార్నర్ సద్గురు పౌండేషన్, పోలాసా వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు 50 మంది యువరైతులు సందర్శించగా రైతులకు ఆయన పంటలు వేసే విధానంపై అవగాహన కల్పించి మాట్లాడారు. వ్యవసాయం ద్వారా భూమి యొక్క సేంద్రియ కర్బానాన్ని పెంచడానికి అవలంబించవల్సిన పద్ధతి పాలేకర్ గారి పద్ధతి సివిఆర్ పద్ధతి తదితర వివరాలను రైతులకు వివరించారు. సస్యరక్షణ చర్యలను ఏ విధంగా చెపట్టాలనే అంశంపై యువ రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. తడి పోడి పద్ధతి ద్వారా చెపట్టే విధానాలను వివరించారు. సమీకృత వ్యవసాయం ద్వారా ఆదాయం రెట్టింపు చేసుకునే మార్గాలు తెల్సు కునే విధానంలో భాగంగా ఐదు రోజుల శిక్షణ ఇవ్వగా శుక్రవారం రోజు మల్లికార్జున్ రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని పలువురు రైతులు శాస్త్రవేత్తలు సందర్శించారు. తాను వ్యవసాయ రంగంలో అవలంబిస్తున్నటువంటి పద్ధతులను రైతులకు అవగాహన కల్పించారు. మొగి పురుగుతీవ్రతను అరికట్టేందుకు పద్ధతులను వివరించారు.

## కళా తపస్వికి ఘన నివాళి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



భారతీయ చిత్ర పరిశ్రమను ప్రపంచ పుటల్లోకి తీసుకెళ్లిన మహోన్నత దర్శకుడు పద్మశ్రీ కళా తపస్వీ కె.విశ్వనాథ్,తెలుగు చిత్రాలలో సంస్కృతి,సంప్రదాయాలను విశ్వ వ్యాప్తం చేసిన ఆయన మృతి భారతీయ తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటు అని కళాశ్రీ అదినేత గుండేటి రాజు అన్నారు.శుక్రవారం కళాశ్రీ సాహితీ వేదిక జగిత్యాల ఆధ్వర్యంలో స్థానిక దేవిశ్రీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన స్వర్గీయ కె.విశ్వనాథ్ సంతాప సమావేశంలో కళాకారులు,సాహితీవేత్తలు,ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి,రెండు నిమిషాలు మౌనం వహించి ఘన నివాళ లర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు,తెలంగాణ జాగృతి జిల్లా ప్రతినిధి ఉజగిరి జమున,కవయిత్రులు మద్దెల సరోజన,అయిత అనిత, లక్కారాజు శ్రీలక్ష్మి,ఉపాధ్యాయ సంఘాల నాయకుడు బోనగిరి దేవయ్య, న్యాయవాది భూసారపు శ్రీనివాస్‌గౌడ్,గాజుల రాజేందర్, పెండెం జలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఆకలి తీర్చడమే లక్ష్యం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



విందులు, వినోదాల్లో మిగిలిన అన్నాన్ని పడవేయకుండా నిరుపేదల ఆకలిని తీర్చేడమే సేవాదళ్ ప్రత్యేక లక్ష్యమని సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు అన్నారు. మండలంలోని సర్ప రాజ్‌పల్లె గ్రామంలో ఆదరి శ్రీనివాస్-లావణ్య దంపతుల ఇంట్లో అమ్మవారి పూజ జరుగగా, అందులో మిగిలిన అన్నాన్ని సుమారు 25కుటుంబాలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు అభిషేక్, చెన్న విశ్వేశ్, కార్తీక్, నవదీప్, చిరంజీవి, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ దళిత బంధు ఇవ్వాలి

**- పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రత్నం రమేష్**

ముత్తారం, ప్రభాతవార్త.




అర్హులైన దళితులందరికీ పార్టీలకు అతీతంగా దళిత బంధు ఇవ్వాలని పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రత్నం రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో ఏర్పాటు చేసిన పిడిఎస్‌యు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దళిత బంధు పథకం అర్హులైన వారికి కాకుండా కేవలం అధికార బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలకే ఇస్తున్నారని, దీంతో అర్హులకు లబ్ది చేకూరడం లేదని అన్నారు. హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటించి ప్రతీ నియోజక వర్గంలోని పేద దళిత కుటుంబానికి ఈ దళిత బంధు పథకాన్ని అమలు చేస్తామని చెప్పి, ఇప్పుడేమో సంవత్సరానికి కేవలం 500 నుంచి 1500 మంది లబ్దిదారులకే మాత్రమే ఇస్తామని అంటున్నారని, ఇది సరికాదని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు ఎలాంటి పక్షపాతం లేకుండా అర్హులైన వారికి దళిత బంధు పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు భరత్, సంతోష్, సందీప్, రమేష్, సిద్ధార్థ, చింటూ తదితరులున్నారు.

## కన్నుల పండుగగా స్వామి వారి కళ్యాణం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నల్లగొండ నృసింహుని బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని స్వామివారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు. మహిళలు స్వామివారికి ఒడిబియ్యం సమర్పించారు.మొక్కులు చెల్లించు కున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి స్వర్ణలతరాజనర్సింగరావు,చొప్పదండి ఎమ్మెల్యే సతీమణి దీవెన,ఆలయ ఈఓ మారుతి,తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఘనంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు జన్మదిన వేడుకలు

**-కోనరావుపేటలో స్వీట్లు, పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు**

కోనరావు పేట, ప్రభాతవార్త



కోనరావుపేట మండల కేంద్రంలో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు 67వ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు జన్మదిన వేడుకలకు రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ ముఖ్య అతిథిగా విచ్చేసి కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనం మెచ్చిన నేత ఎమ్మెల్యే రమేష్‌బాబు చేసిన సేవలే తిరుగులేని నాయకునిగా నిలబెట్టాయన్నారు. అలాంటి నేత ఇలాంటి ఎన్నో జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య,వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ మిర్యాల ప్రభాకర్‌రావు, సెస్ వైస్‌చైర్మన్ తిరుపతి,సర్పంచ్‌లో సంతోష్,వంశీరావు,గంగాధర్,రాములునాయక్, ఎంపీటీసీ చారీ, ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ భర్తను పరామర్శించిన ఇంచార్జీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని 10వ వార్డు కౌన్సిలర్ సిరికొండ భారతి భర్త రాజయ్య అనారోగ్యంతో పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న మున్సిపల్ ఇంచార్జీ చైర్మన్ గోలి శ్రీనివాస్ కౌన్సిలర్లతో కలిసి శుక్రవారం వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పంబాల రామ్ కుమార్,తోట మల్లికార్జున్,బోట్ల జగదీష్,నారాయణ రెడ్డి,కూతురు రాజేష్,టిఆర్ఎస్ నాయకులు బందారు నరేంధర్,బద్దం జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు కిరాణా సామాగ్రి పంపిణీ

ధర్మపురి,ప్రభాతవార్త :

పేదరికం, అనారోగ్య కారణాలతో ఇబ్బందులు పడుతున్న ధర్మపురికి చెందిన నాలుగు కుటుంబాలకు శ్రీలక్ష్మీనరసింహ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు రూ.10 వేలు విలువ గల కిరాణ సామాగ్రిని పంపిణీ చేశారు. ధర్మపురికి చెందిన కొందరు వ్యక్తులు పేదవారికి సాయం చేయాలనే ఉద్దేశంతో గత కొంతకాలం క్రితం లక్ష్మీనరసింహ స్వచ్ఛంద సంస్థ పేరుతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసుకొని ప్రతినెలా కొంత డబ్బులు జమచేసుకుంటున్నారు. అందులో భాగంగా ముగ్గురు అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు, మరొకరు ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న కుటుంబానికి నెలకు సరిపడా కిరాణా సామాగ్రిని పంపిణీ చేశారు. రంగ హరినాథ్, పప్పుల శ్రీనివాస్, స్తంభంకాడి జగదీష్, రంగు లక్ష్మీనరహరి, కోరిడె కిరణ్ కుమార్, జైశెట్టి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలతో మేధాశక్తి పెంపొందుతుంది

## -మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్



మానకొండూర్, ప్రభాతవార్త :

విద్య వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల మేధాశక్తి పెంపొందుతుందని మానకొండూర్ సీఐ రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్మీడియట్ దశ చాలా కీలకమైనదన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రైవేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం మెరుగైన విద్యను అందిస్తున్నారని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మంచి మార్గంలో పయనించాలని సూచించారు. కళాశాల విద్యార్థులు గత వారం రోజులుగా కష్టపడి తయారు చేసిన గణితం, భౌతిక, రసాయన, వృక్షశాస్త్రం, జంతు శాస్త్రంలకు సంబంధించిన గోడపత్రాల ప్రదర్శన చాలా బాగుందని విద్యార్థులను సీఐ అభినందించారు. కళాశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయరావు, అధ్యాపకులు రాణీ, కిరణ్, జీనత్, శైలజ, రుద్రవరం తిరుమల, కర్ణ,, రమేష్, శరత్, శ్రీధర్, మంజుల, ప్రగతి, విద్యార్థులు పాల్గొన్నారు.




## డబుల్ బెడ్‌రూమ్ కేటాయించాలని ఎమ్మార్వోకు వినతి

చొప్పదండి ప్రభాతవార్త:



అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్‌లను కేటాయించాలని సిఐటియూ జిల్లా ఉపాధ్యాక్షులు యూ. శ్రీనివాస్ కోశాధికారి జి. రాజేశంలు తెలిపారు. ఈ మేరకు మండల నయాబ్ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. మండలంలో నిరుపేద అసంఘటిత కార్మికులు, హమాలీ వ్యవసాయ మార్కెట్ కూలీలు, పవర్‌లూమ్ కార్మికులు, చేనేత కార్మికులు, మున్సిపల్ కార్మికులకు ఇండ్ల స్థలాలను డబుల్‌బెడ్‌రూమ్‌లను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పవర్‌లూమ్ నాయకులు నాగభూషణం, కృష్ణహరి, హమాలీ నాయకులు కుమార్, శంబయ్య, మున్సిపల్ కార్మికులు శంకర్, అంజయ్య, మహిళా నాయకులు వసంత, చంద్రకళ, మల్లవ్వ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## షర్మిల పాదయాత్రలో పాల్గొన్న తడగొండ సత్యరాజ్‌వర్మ

చొప్పదండి ప్రభాతవార్త:



వైఎస్ఆర్‌టిపి అద్యక్షురాలు షర్మిలరెడ్డి చెపట్టిన పాదయాత్రలో వైఎస్ఆర్‌టిపి చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ తడగొండ సత్యరాజ్‌వర్మపాల్గొన్నారు. ఈ మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేట నియోజక వర్గంలోని నెక్కొండ గ్రామంలో పాదయాత్ర ప్రజాప్రస్థానం పేరుతో ప్రారంభం కాగా పాల్గొన్నారు. చొప్పదండి నియోజక వర్గం నుంచి అన్ని మండలాల నుండి పలువురు నాయకులు తరలివెళ్లారు.

## ఘనంగా శ్రీవిఘ్నేశ్వరాలయ వార్షికోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసంకల్ప విఘ్నేశ్వరాలయం 19వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ఉదయం నుండి సుప్రభాత, గణపతి పూజ, కళస్థాపన, రక్షాకంకణం, పంచామృతాభిషేకాలు, గణపతి సహస్ర మోదుక హవనం నిర్వహించి, విఘ్నేశ్వరునికి 108బోగాల నైవేద్యాలు సమర్పించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు, విశ్వహిందూ పరిషత్ నగరశాఖ అధ్యక్షులు, జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త సురేష్, ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## నిబంధలతో బస్సులను నడపాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



బస్సులు నడిపే డ్రైవర్ నియమ, నిబంధనలతో బస్సులను నడుపాలని డిపో మేనేజర్ ప్రసూన్న లక్ష్మీ అన్నారు. స్థానిక డిపోల హైర్ బస్ డ్రైవర్‌లకు సురక్షితమైన డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణీకుల పట్ల మర్యాదగా ప్రవర్తించడం, బస్సును కోరిన చోటే దింపడం, ఎక్కించుకోవాలన్నారు. బస్సులను అతివేగంగా నడుపకూడదని, ముఖ్య కూడళ్లలో, జన సంచారంలో నెమ్మదిగా బస్సులు నడుపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫోర్‌మెన్ తిరుపతి, సూపరెండెంట్ జిపి.సింగ్, మెట్‌పల్లి వెంకటేశం, హైర్ బస్సు డ్రైవర్స్, సేఫ్టి డ్రైవింగ్ ఇన్స్‌పెక్టర్స్, వార్డెన్స్ పాల్గొన్నారు.

## సిపిని కలిసిన నాయకులు

చొప్పదండి ప్రభాతవార్త:



కరీంనగర్ పోలీస్ కమీషనర్‌గా నూతనంగా బాద్యతలు స్వీకరించిన సుబ్బారాయుడును పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ మేరకు చొప్పదండి పట్టణ బిఆర్ఎస్ అద్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, హైకోర్టు న్యాయవాది సుధాకర్, కొలిమికుంట గ్రామ నాయకులు తిరుపతి, తదితరులు కలిసి సిపికి పుష్పగుచ్ఛం అందించారు. ఆయన హయంలో శాంతిభద్రతలు పకడ్బందిగా అమలు అవుతాయని వారు తెలిపారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీఅయ్యప్ప స్వామి, జ్ఞాన సరస్వతీ మాత ఆలయాల వార్షికోత్సవ వేడకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గత 19సంవత్సరాల క్రితం మైసూర్ దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానందస్వామిచే విగ్రహ ప్రతిష్ట జరిపి నిత్య ధూప, దీప నైవేద్యాలతో, ప్రతి యేటా నిర్వహించే ఉత్సవాల్లో భక్తులతో దేవాలయాలు ఆలరాడుతున్నాయని ఆలయ గౌరవాధ్యక్షులు చిదురాల నారాయణ, అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్‌లు అన్నారు. ఆలయంలో అర్చకులు త్రిపాఠి శర్మ, గౌతమ్‌శర్మలు ఆలయంలో అయ్యప్పస్వామి, సరస్వతీమాత మూలవిరాట్టులకు పంచామృతిభికాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి తోట రాజు, సహాయ, సాంస్కృతిక, ప్రచార కార్యదర్శులు కాసు క్రాంతి, శ్రీరాముల శ్రీనివాస్, చలిగంటి వినోద్, గడ్డం మధు, గాజేంగి లక్ష్మీపతి, శ్రీనివాస్, సాయి, అజయ్, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే శిక్ష తప్పదు

### -- రూరల్ సిఐ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల పరిధీలోని ప్రతి వాహనదారు పోలీస్ సూచనలు, నిబంధనలు పాటించ కుండా మద్యం సేవించి వాహ నాలు నడిపితే శిక్ష తప్పదని జమ్మి కుంట రూరల్ సిఐ జువ్వాజీ సురేష్ అన్నారు. శుక్రవారం వాహన తనిఖీలో భాగంగా మండలంలోని రెడ్డిపల్లి గ్రామం వద్ద సిఐ, ఎస్ఐ శేఖర్ రెడ్డిలు వాహన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ప్రతి వాహన దారు అనుమతి పత్రాలు దగ్గర ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళ్ళరాదని, హెల్మెట్ ధరించాలని ఇదిలా ఉండగా నాలుగు చక్రాల వాహనదారు లు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని వివరించారు. ఆటో డ్రైవర్ యూనిఫాం తప్పక ధరించాలని, మితిమిరిన ప్రయాణికులను ఎక్కించరాదని సూచించారు. నిబంధనలు పాటించకుండా తనిఖీల సమయంలో పట్టుబడితే జరిమానాతో పాటు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుందని తెలిపారు.

## అంజలి గ్రూప్ ఫౌండేషన్ కోఆర్డినేటర్‌గా గణేష్

కోరుట్ల, ప్రభాతవార్త

నిరుపేదలు, అభ్యాగులు, విధి వంచితులకు పిలువగానే మేమున్నామంటూ, అందరిని ఆపదలో ఆదుకుంటూ అందరి మన్ననలు పొందుతున్న అంజలి గ్రూప్ ఫౌండేషన్ కోరుట్ల కోఆర్డినేటర్‌గా పట్టణానికి చెందిన సామాజిక వేత్త కటుకం గణేష్‌ను నియమిస్తున్నట్లు అంజలి గ్రూప్ ఫౌండర్ కామిశెట్టి రాజు ఆదేశాలు జారీ చేశారు. గతంలో అనేక కార్యక్రమాలు నిర్వహించి, పట్టణంలో అభివృద్ధి సమాజ హితం కోసం ఆవిర్భఇంచిన అంజలి గ్రూప్ ఫౌండేషన్ నిర్వహించబోయే కార్యక్రమాలు మరింత వేగంగా గ్రామ, పట్టణాల్లో విజయవంతం చేయడానికి గణేష్‌ను నియమించినట్లు తెలిపారు. మండలాల్లో, గ్రామాల్లో కమిటీల నిర్మాణం చేయవలసిందిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాపెల్లి కమార్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ కోఆర్డినేటర్ పసుల రవికుమాలు కోరారు. కోఆర్డినేటర్‌గా నియమాకానికి కృషి చేసిన ఎన్నం కిషన్‌రెడ్డికి గణేష్ కృతజ్ఞతలు తెలిపారు. గణేష్ నియామకం పట్ల సాగర్, ఎండి. సనావొద్దీన్, జాల వినోద్, సుజన్, అలీ, శ్రీధర్, రాజశేఖర్‌లు హర్షం వ్యక్తం చేశారు.



జగిత్యాల వార్త

# ఇంటర్ విద్య పటిష్టానికి నవీన్ మిట్టల్ సేవలు అవసరం

## జగిత్యాల జిల్లా కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు రేమిడి మల్లారెడ్డి

గొల్లపల్లి,(ప్రభాతవార్త) : దశాబ్దాలుగా ఇంటర్మీడియట్ విద్యలో పేరుకు పోయిన పలు సమస్యలు పరిష్కారానికి, ఇంటర్ విద్య పరిరక్షణకు ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్ చేపట్టిన పలు సంస్కరణలు ఇంటర్మీడియట్ విద్య పటిష్టానికి ఎంతో దోహదపడుతాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాలలో కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం (475) జగిత్యాల జిల్లా అధ్యక్షులు రేమిడి మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ కమిషనర్ కార్యాలయం కొన్ని దశాబ్దాలుగా అవినీతి వరుల అక్రమార్కుల అడ్డాగా మారిందని, అనతి కాలంలోనే అలాంటి అక్రమార్కుల భరతం పట్టి ఇంటర్మీడియట్ విద్య కార్యాలయాన్ని గాడిలో పెట్టారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సిబ్బంది హాజరును మెరుగు పరుచుటకు బయోమెట్రిక్ వ్యవస్థను ఏర్పాటు చేశారని, ఈ ఆఫీస్ పద్ధతి ద్వారా త్వరితగతిన సమస్యల పరిష్కారం అయ్యేందుకు కృషి జరుగుతుంద న్నారు. ప్రపంచ వ్యాప్తంగా విద్యలో సాంకేతిక పరిజ్ఞా నాన్ని క్రోడీకరించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, త్వరితగతిన ఫలితాలను అందించ డానికి ఆన్‌లైన్ మూ ల్యాంకన పద్ధతిని ప్రవేశపెట్టిన మహా నీయుడని కొని యాడారు. నవీన్ మిట్టల్‌ను పబ్లిక్ పరీక్షలు పూర్తయ్యేంత వరకు ఇంటర్మీ డియట్ కమి షనర్‌గా అదనపు బాధ్యతలతో కొనసాగించుటకు కృషి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



## ప్రాధాన్యత లేని కేంద్ర బడ్జెట్

### - ఎస్.సి. సెల్ అధ్యక్షులు ముద్దం కుమార్

చొప్పదండి ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం 2023 ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రాధాన్యత లేకుండా ఉందని బిఆర్ఎస్‌పార్టీ ఎస్.సి. మండలశాఖ అధ్యక్షులు ముద్దం కుమార్ అన్నారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజల ఆశలు అవిరి అయ్యాయనితెలిపారు. కొత్త జిల్లాల్లో ఐఐటి నవోదయ విద్యా సంస్థల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు. దేశవ్యాప్తంగా 154 నర్సింగ్ కళాశాలలు మంజూరు చేయగా అందులో కరీంనగర్‌కు స్థానం ఉందో లేదో కూడా ప్రకటించలేదని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణంపై స్పష్టత లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఉపాధి హామీ కూలీలకు మొండి చేయి చూపించిందని అన్నారు. గత నాలుగు నెలల నుండి ఉపాధి హామీ కూలీలకు ఇంకుడు గుంతలు నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులకు డబ్బులు చెల్లించలేదని అన్నారు. ఏది ఏమైనా కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రాధాన్యత లేదని అన్నారు.



## అమెరికా అంతర్జాతీయ సదస్సులో పాల్గొననున్న వంశీకృష్ణ

చొప్పదండి ప్రభాతవార్త:



అమెరికా అంతర్జాతీయ సదస్సులో పాల్గొనేందుకు ఎన్. వంశీకృష్ణకు అరుదైన అవకాశం లభించింది. ఈ మేరకు బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్‌టెక్నాలజి పిలానిలో డా. జె. సౌమ్య మార్గదర్శకత్వంలో పరిశోధన చేస్తున్న ఎన్. వంశీకృష్ణకు అమెరికా అంతర్జాతీయ సదస్సులో పాల్గొనేందుకు అవకాశంలభించిందని శ్రీచైతన్య పిజి కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ ఎన్. సదాశివశర్మ తెలిపారు. మే నెలలో 21 నుండి 25 వరకు ఈ సదస్సును నిర్వహిస్తారని తెలిపారు. ఐదు రోజుల పాటు నిర్వహించే సదస్సులో సిస్టమ్ ఆన్‌చిప్ నెట్ వర్క్ ఆన్‌చిప్ అండ్ మల్టీకోర్ సిస్టమ్ అనే అంశంపై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సదస్సుకు వివిధ దేశాల నుండి పలువురు ప్రముఖ కంపెనీల దిగ్గజాలు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. జె. సౌమ్య, ఎం. వెంకట్‌రమణ శర్మ, సదాశివశర్మ, తదితరులు పాల్గొని వంశీకృష్ణను అభినందించారు.

## వీణవంక మండల కేంద్రంలో వారసంతను ప్రారంభించిన సర్పంచ్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వార సంతను ఏర్పాటు చేయగా శుక్రవారం సర్పంచ్ నీల కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. చుట్టు పక్కల గ్రామల ప్రజల సౌకర్యార్థం ఈ సంతను ఏర్పాటు చేశామని, దీనిని చుట్టు పక్కల మండలాల వాణిజ్య వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వింధో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ భాను చందర్‌తో పాటు వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేషనల్ సాఫ్ట్ బాల్ రిఫరీగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పిఈటి గౌతమ్

జగిత్యాల టౌన్,(ప్రభాతవార్త :



జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు అంపైర్‌గా శ్రీ చైతన్య టెక్నో స్కూల్, కృష్ణానగర్ వ్యాయామ ఉపాధ్యాయుడు జి.గౌతమ్ ఎంపికయ్యారు. ఈనెల ఫిబ్రవరి 4 నుండి 9 వరకు ఒరిస్సా రాష్ట్రంలోని పూరి జిల్లాలో జరిగే జాతీయ స్థాయి సీనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నారు. జగిత్యాల జిల్లా నుండి జాతీయ స్థాయికి అంపైర్‌గా ఎంపికైన గౌతమ్‌ని పాఠశాల ప్రిన్సిపల్ సచిన్, జిల్లా సాఫ్ట్ బాల్ ప్రెసిడెంట్ మనోహర్, సెక్రటరీ చెన్న వెంకటేష్, పి.ఈటీలు మహేష్, గంగాధర్, తోటి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పోషకులు అభినందించారు.

## విద్యార్థులకు 15 వేల విలువగల పుస్తకాల పంపిణీ

కొడిమ్యాల,(ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో పదవ తరగతి విద్యార్థులకు రూపాయలు 15 వేలు విలువగల పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. శుక్రవారం మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కేరింగ్ హాండ్స్ టుగెదర్ ఫౌండేషన్ వరంగల్ వారు ఏర్పాటు చేసిన సహకారంతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కని క్రమశిక్షణతో చదువుకొని 10/10 జిపిఎ సాధించి స్కూల్‌కి, ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు, సంస్థ నుండి సహాయ సహకారములు అందించుటలో ముందుంటామని పేర్కొన్నారు. సంస్థ సభ్యులకు ప్రిన్సిపల్, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బి.లావణ్య, ఎస్ఎంసి చైర్మన్ ఎర్రోజు శ్రీనివాసాచారి, కేరింగ్ హాండ్స్ టుగెదర్ ఫౌండేషన్ బాధ్యులు రాజ్‌కుమార్, వినయ్, ఉపాధ్యాయ బృందం బి.మోహన్, జె.శ్రీధర్, రజని, భాగ్యలక్ష్మి, స్వప్న విద్యార్థులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లిలో ఆయిల్ ఫాం సాగుకు మొక్కలు నాటిన రైతు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాడ ఉమా సమ్మిరెడ్డి గ్రామ శివారులో తనకున్న 3 ఎకరాల భూమిలో ఆయిల్ ఫాం సాగుకు ఎకరాకు 57 మొక్కల చొప్పున రాగా పూజ నిర్వహించి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి రాకేష్, ఉప సర్పంచ్ మాడ విజేందర్ రెడ్డి, విండో డైరెక్టర్లు చెక్కబండి శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి మాధుసూదన రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, రైతులు శివారెడ్డి, పాపిరెడ్డి, వీరారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో సస్యభారత్‌లో భాగంగా రైతులకు సన్మానం

జగిత్యాల,(ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కృష్ణానగర్‌లో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో సస్యభారత్ కార్యక్రమంలో రైతులను సన్మానించారు. రైతుల యొక్క గొప్పదనాన్ని విద్యార్థులకు తెలియజేయడం కొరకు విద్యార్థుల తల్లిదండ్రులైన రైతులను పాఠశాలకు ఆహ్వానించి, వారికి చిరు కానుకలతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు విద్యార్థులకు వాళ్ల అనుభవాలను తెలియజేశారు. శ్రీ చైతన్య ప్రిన్సిపల్ టి.సచిన్ మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నుముక అలాంటి రైతులు ఈ మధ్యకాలంలో పంటలు పండించక పరిశ్రమలకు భూములను అమ్ముడం సరి అయినది కాదని భారతదేశం సస్యశ్యామలంగా ఉండటానికి ప్రతి ఒక్క రైతు పాడిపంటలను పండించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ వంశీకృష్ణ, సి బ్యాచ్ ఇంచార్జీ గంగాధర్, టెన్త్ ఇంచార్జీ రాజేందర్, రైతులు, విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కంటివెలుగు క్యాంప్‌ను పరిశీలించిన డాక్టర్ తులసీదాస్

ప్రభాతవార్త, ఇల్లందకుంట:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన 'కంటి వెలుగు' పథకాన్ని జనవరి 19 నుండి రాష్ట్ర మంతటా క్యాంప్‌లను ఏర్పాటు చేస్తూ అందరికి కంటి పరీక్షలు నిర్వహిస్తూ అవసరమైన వారందరికి అద్దాలను, మందులను పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇల్లందకుంట వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సిరిసేడు గ్రామంలో నిర్వహించిన కంటివెలుగు క్యాంప్‌ను మండల వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ పరిశీలించారు. ఈ క్యాంప్‌లో మొత్తం 130 మందికి పరీక్షలు నిర్వహించామని, ఇందులో దగ్గర చూపులో స్పష్టతకు నలుగురికి, దూరం చూపులో స్పష్టతకు పది మందికి అద్దాలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగలక్ష్మీ, హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.మోహన్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ జి.రవీంద్రనాథ్, డీఈఓ రామనాథన్, ఆప్తోమెట్రిస్ట్ రష్మిత, సత్యం, ఏఎన్ఎంలు సృజన, గిరిజ, సంధ్య, రజిత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## దేశాయిపల్లిలో వైభవంగా పూజ మహోత్సవం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామంలో గ్రామ దేవతల ప్రతిష్టత్ భాగంగా మొదటి రోజు గణపతి పూజ మహోత్సవం జరుగుగా దీనిలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి దంపతులు, గ్రామ సర్పంచ్ గాలేటి జ్యోతి సురేందర్ రెడ్డిలు పాల్గొని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు.



మెటుపల్లి వార్త

# పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలి

**- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు, కాంగ్రెస్‌కే పోటీ**

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్‌లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన పార్టీ మరింత పటిష్టమవుతుందని తెలిపారు. ముందస్తు ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చినా కదిలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. అభద్రత భావంతో కాకుండా ఆత్మ విశ్వాసంతో ముందుకు పోవాలని వెల్లడించారు. రాజన్న ఆలయ డెవలప్మెంట్ లేదు, ఎగువ మానేరు పూర్తి చేయలే, డబుల్ బెడ్‌రూం లేవు అని మండిపడ్డారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. రైతుల సమస్యలు తీసుకొని వాటిపై పోరాడాలని తెలిపారు. రాహుల్‌గాంధీ పాదయాత్రతో మోడీకి భయం పట్టుకుంది అన్నారు. కేంద్ర బడ్జెట్ లోపాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. 6వ తేదీ నుండి ప్రారంభమయ్యే హాత్ సే హాత్ జోడో అభియాన్ అందరూ విజయవంతం చేయాలన్నారు. ప్రతి కార్యకర్తకు తాము అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగుల సత్యనారాయణ, కూస రవీందర్, ఆకునూరి బాలరాజు, సూర దేవరాజ్, కాముని వనిత, లింగాల భూపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు టోనీ, జిల్లా యూత్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం వితరణ

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన జన్నే భద్రయ్య గత నెల 20వ తేదిన తన వ్యవసాయ భూమి వద్ద పనులు ముగించుకుని వస్తుండగా మడిపల్లి - కనగర్తి గ్రామాల మధ్య గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలు పాలైన అతనిని తన కుటుంబ సభ్యులు జమ్మికుంటలోని శ్రీరామ మల్టీ స్పెషాలిటీ హస్పటల్‌కు తీసుకువెళ్లగా పరిస్థితి విషమంగా ఉందని ఆసుపత్రి వారు తెలుపడంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించారు. గత నెల 25వ తేదిన తెల్లవారుజామున చికిత్స పొందుతూ మృతి చెందాడు. శుక్రవారం జాతయ కళా రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ ( ప్రభు )మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి యువజన విభాగం నాయకులు అంబాల రాజు, ద్రావిడ కళా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామంచ భరత్, గంగారపు తిరుపతి, అంబాల సాయిలు, చంద్రయ్య, బిక్షపతి పాల్గొన్నారు.

## పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో పంచముఖాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9గంట లకు వేదపారాయణం,గోపూజ,గణపతిపూజ,స్వస్తిన్యాహ వాచనం, మాతృక పూజ, నాన్దీనమారాధన,పంచగవ్య ప్రాశనం, ఋత్వగ్యరణం, దీక్షాధారణ ఆగ్ని మధనం,యాగశాల ప్రవేశం,శోభాయాత్ర,యోగిని,వాస్తు క్షేత్రపాలక, నవగ్రహ,సర్వతో భద్రమండల స్థాపానాధికం,అగ్ని తంత్రము,సాయంత్రం 5గంటలకు జలాధివాసం,సాయంతనపూజ,నీరాజన మంత్ర పుష్పములు, తీర్థప్రాసాద వితరణ చేశారు. గుడిపాటి రాధ మనోహర్‌రెడ్డి, జంగలత రమణారెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేదండితులు బ్రహ్మశ్రీ అయ్యదేవర గణేష్ శర్మ, అన్నయ్యశర్మ, వల్లూరి సతీష్ శర్మ,మహేష్ శర్మలు మంత్రోశ్చారణలతో ప్రతిష్ఠ మహోత్సవాలు ఆంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ఆరెల్లి సుజాత, ఎంపీటీసీ సుముకం మల్లారెడ్డి,ఉపసర్పంచ్ సుకేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు,ఆలయ కమిటీ,రెడ్డి సంఘం, మహిళలు ,గ్రామస్థులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న జగిత్యాల ఎస్పి భాస్కర్

*మల్యాల, ప్రభాత వార్త:*



జగిత్యాల జిల్లా పోలీస్ ఎస్పిగా పదవి బాధ్యతలు చేపట్టిన భాస్కర్ మొదటిసారిగా తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి శుక్రవారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎస్పికి ఘన స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మల్యాల ఎస్ఐ చిరంజీవి, ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపీపీ రమాదేవి**

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకునే అమలు చేస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని కళ్ళతో బాధపడే ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి అన్నారు. శుక్రవారం బాలరాజు పల్లెలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కుష్ఠి వ్యాధిపై అవగాహన కల్పించి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలకు పోషకాహారం అందుతుందా లేదా అని అడిగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మొగురం రమేష్,సర్పంచి రాజయ్య,కంటి వెలుగు క్యాంపు వైద్యాధికారులు రత్నాకర్ లహారిక,ఎంపీడీవో వేణుగోపాలరావు, ఎంపీవో కిరణ్,జూలపల్లి వైద్యాధికారి సంపత్‌రెడ్డిలతో పాటు ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన

## ఆడబిడ్డ వివాహాలతో పాటు మృతుల కుటుంబాలకు పాడి ఆర్థిక సహాయం

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండల కేంద్రంలో మా ఇంటి కానుకలో భాగంగా శుక్రవారం ఇటీవల నూతనంగా వివాహం జరిగిన కుటుంబాలైన రాంపెల్లి లక్ష్మి రాజలింగం కుమార్తె అనూష అదే విధంగా కళ్యాణం యాద లక్ష్మి ఎల్లస్వామి కుమార్తె చందనకు 5వేల రూపాయల వంతున పాడి ఉదయనందన్ రెడ్డి పంపించగా ఆయన బృందం మాజీ జడ్పిటిసి దాసారపు ప్రభాకర్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, కో ఆప్షన్ మెంబర్ హామీద్, ప్రకాష్, లోకేష్, ప్రభాకర్, కుమారస్వామిలు అందజేశారు. ఇదిలా ఉండగా వీణవంక మండల కేంద్రంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన రాయిశెట్టి గౌరయ్య, రాయిశెట్టి కొమురయ్య, ఒరెం ఈశ్వరయ్య, రెడ్డి రాజుల కనుకమ్మ, ఎలక పల్లి కనుకమ్మల కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్కరికి 5వేలు పాడి ఉదయ నందన్ రెడ్డి పక్షాన వారు అందించారు.

## ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బొద్దుల

*ఎలిగేడు,ప్రభాతవార్త :*




ఎలిగేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు పుట్టినరోజున పురస్కరించుకొని శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న క్రికెట్ ప్రారంభోత్సవంలో హోం శాఖ మంత్రి మహమ్మద్ అలీ,ఐడీసీ చైర్మన్ వేణుగోపాలచారి తెలంగాణ స్పోర్ట్ అథారిటీ చైర్మన్ ఆంజనేయ గౌడ్ ఆర్టిఐ కమిషనర్ మోహమ్మద్ అమిర్లతో కలిసి కెసిఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని స్థాపించి దేశ రాజకీయాల్లో చక్రందింపడం ఖాయమన్నారు. క్రీడాకారులకు కేసీఆర్ ఫోటో ఉన్న టీ షర్టులను అందించారు.

## ఇండియన్ ఆర్మీకి ఎంపికైన యువకుడికి సన్మానం

*ఎండపల్లి,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన మంతెన సత్తమ్మ రాయమల్లు దంపతుల కుమారుడు మంతెన హృతిక్ రోషన్ ఇండియన్ ఆర్మీలో అగ్నిపత్‌లో ఉద్యోగం పొందిన సందర్భంగా గ్రామ సర్పంచ్ గెల్లు చంద్రశేఖర్ యువ కుడికి శుక్రవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. హృతిక్ రోషన్ దేశానికి సేవచేసే అవకాశం రావడం తమ గ్రామానికి ఎంతో గర్వకారణమని సర్పంచ్ అన్నారు.



## జిల్లా ఎస్పీని కలిసిన బిఎస్పీ నాయకులు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

బహుజన్ సమాజ్ పార్టీ జగిత్యాల జిల్లా కమిటీ నియోజకవర్గ కమిటీ శుక్రవారం సాయంత్రం జగిత్యాల జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్‌ను పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఇంచార్జీ మద్దెల నారాయణ,జిల్లా ఉపాధ్యాక్షులు దేవ్ సింగ్ రాథోడ్,జగిత్యాల జిల్లా ప్రదాన కార్యధర్శి బొల్లంపెల్లి సంపత్‌కుమార్,నియోజకవర్గ ఇంచార్జీ గడప చంద్రశేఖర్,జగిత్యాల టౌన్ ప్రెసిడెంట్ పరకాల విజయ్ కుమార్‌లు.

# కాంగ్రెస్ హయంలోనే మంథని అభివృద్ధి

**- యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు శ్రీనివాస్**

*మంథని రూరల్ - ప్రభాతవార్త*

ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి కేవలం మంథని నియోజకవర్గంలోనే జరుగుతుందని ఇతర ఎమ్మెల్యేలు కోర్టుకు వెళ్లిన విషయం ప్రస్తుత అధికార పార్టీ నాయకులు మరిచిపోయారని నియోజక వర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ హయాం లోనే జరిగిందని యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్,మండల ఎస్సీ సెల్ యూత్ అద్యక్షుడు మంథని రాకేశ్ పేర్కొన్నారు. శుక్రవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమాశంలో వారు మాట్లాడారు. ఏ నియోజక వర్గంలోనైనా ఎమ్మెల్యే ప్రతిపాద నలపైననే అభివృద్ధికి నిధులు మంజూరు అవుతాయని ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిదుల కోసం గత




రెండు నెలల క్రితమే రూ.12కోట్లతో మంత్రికి ప్రతిపాదనలు ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు పంపించా డని వారు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పట్ల అవగాహన ఉన్న శ్రీదర్‌బాబు గ్రామాల నుండి ప్రపోజల్స్ తయారుచేసి మంత్రికి వినతిపత్రం అందించటం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని బగుళ్ల గుట్ట, సందరెల్లి, ప్రతాపగిరిగుట్ట దేవాల యాల అభివృద్ధికోసం గతంలో చాలాసార్లు కేంద్ర, రాష్ట్ర మంత్రులకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేసిన విష యాన్ని వారు గుర్తు చేశారు. అబివృద్ధి విష యంలో అసెంబ్లీలో మాట్లాడేది ఎమ్మెల్యే అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచు కోవాలన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి ఎవరు చేశారో వచ్చే ఎన్నికల్లో ప్రజలు నిర్ణయిస్తారని వారు అన్నారు. ఈ సమావేశంలో యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, నాయకులు వేల్పుల రాజు, రాంరాజశేఖర్, దోరగోర్ల శ్రీనివాస్, నాగుల రాజయ్య, ఎరుకల మధు, అక్కపాక సదయ్య, మంథని శ్రీనివాస్, పోయిల తిరుపతి, పోగుల సాగర్, గంట బాలయ్య, ఎరుకల రమేశ్‌బాబు, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పిని కలిసిన ప్రెస్ క్లబ్ నూతన పాలకవర్గం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



సిరిసిల్ల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్,ప్రధాన కార్యదర్శి పరకాల ప్రవిణ్,కోశాధికారి కాయితి మహేందర్,ఉపాధ్యక్షుడు రఘు, సహాయ కార్యదర్శి రాపెల్లి భాస్కర్,కార్యవర్గ సభ్యులు అన్సారి అలీ, జాన దయానంద్,రాజ రమేష్, శీరిషా,బాబు, తడుక విశ్వనాథం,మేడి కిషన్,మహేష్, ప్రసాద్,పర్శరాములు,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవ ప్రశంస పత్రం అందుకున్న ఎంపివో కు ఘన సన్మానం

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎంపివో మహమ్మద్ వాజీద్‌కు ఘనంగా సన్మానం చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవకు పత్రంను ఎండి. వజీద్ అలీ కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. కాగా ఉత్తమ సేవా పత్రం అందుకున్న సందర్భంగా జామ మసీద్ కమిటి ప్రెసిడెంట్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. సర్వర్ ఆధ్వర్యంలో వీరికి శాలువా తో సన్మానించి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి. జావిద్, హఫీజ్ శాబుద్ధీన్, సర్వర్, రఫీ, మహిబూబ్, బాషామియా, హుస్సేన్, షాదీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు జన్మదిన వేడుకలు

*కథలాపూర్, ప్రభాతవార్త*

వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు జన మ్రదిన వేడుకలన మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్‌డే కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, వైస్ ఎంపీపీ గంద్ర కిరణ్‌రావు, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు బొడ్డు బాలు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం సన్మానించిన వైఎస్ఆర్ టిపి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం సభ్యులను వైస్ఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు చొక్కల రాము శుక్రవారం ఘనంగా సన్మానించారు.అధ్యక్షుడు ఆకుల జయంత్,ప్రధాన కార్యదర్శి పరకాల ప్రవిణ్,కోశాధికారి కాయితి మహేందర్,సహాయ కార్యదర్శి భాస్కర్,కార్యవర్గ సభ్యులు దయనంద్,అలీ,శీరిషా,అల్లే రమేష్,బాబు,రాజ రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంద్రనీల్ జన్మదిన వేడుకలు

*హుజూరాబాద్, ప్రభాతవార్త :*



హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ కుమారుడు వొడితెల ఇంద్రనీల్ జన్మదిన వేడుకలను మండలంలోని సింగాపూర్ గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్, అంగన్‌వాడి పిల్లలకు పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంద మంజుల - సమ్మిరెడ్డి మాట్లాడుతూ... చదువుకు పేదరిక అడ్డుకాకూడదని అన్నారు. వొడితెల కుటుంబ సభ్యులకు ఉన్నత విద్య అందాలనే ఉద్దేశ్యంతో సింగాపూర్ గ్రామంలో ఇంజనీరింగ్ కళాశాలను నెలకొల్పారని అన్నారు. ఈ కార్యనరకమంలో ఇంచార్జీ కార్యదర్శి రాజేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రమ, భాగ్య, రేఖ, సురేష్, మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ఏజెన్సీలపై దాడులు

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



పట్టణంలోని పలు ప్లాస్టిక్ ఏజెన్సీలు, కిరాణా దుకాణాలు, ఇతర షాపులపై మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో నిషేధిత ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకొని జరిమానాలు విధించారు. బట్టసంచులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్,జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## రాష్ట్ర బడ్జెట్‌లో పోతారం లిఫ్ట్ ఇరిగేషన్‌కు నిధులు కేటాయించాలి

**- మాజీ జడ్పీటీసీ మూల సరోజన**

*మంథని - ప్రభాతవార్త*



ఈనెల 6న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో మంథని మండలం పోతారం లిఫ్ట్‌ఇరిగేషన్ పథకానికి నిదులు కేటాయించాలని మంథని మాజీ జడ్పీటీసీ మూల సరోజన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఎత్తిపోతల పథకానికి గతంలో రూ.320కోట్లతో ప్రతిపాదనలు చేయగా దీని తరువాత చెన్నూరు లిఫ్ట్‌ఇరిగేషన్‌కు నిధులు కేటాయించారని ఆమె పేర్కొన్నారు. టేలాండ్ ప్రాంతమైన మంథని ప్రాంతంలో 30వేల ఎకరాల భూమి సాగునీరులేక భీడుభూములుగా మారాయని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం వెంటనే స్పందించి ఈబడ్జెట్‌లో పోతారం లిఫ్ట్‌కు నిధులు కేటాయించాలని ఈ ప్రాంత రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## లక్కేపూర్ గ్రామ మత్స పారిశ్రామిక సహాకార సంఘం ఎన్నిక

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



రాష్ట్ర సహాకార ఎన్నికల అథారిటీ హైదరాబాద్ ఆదేశానుసారం మంథని మండలం లక్కేపూర్ గ్రామ హరి జన మత్స సహాకార సంఘం ఎన్నికను శుక్రవారం నిర్వహించారు. ఈ సంఘం అధ్యక్షునిగా ఎరుకల దుర్గ రాజు, ఉపాధ్యక్షులుగా దూడపాక రాజయ్య, కార్యదర్శిగా మంథని సంపత్, కార్యవర్గ సభ్యులుగా మోతే లింగయ్య, నక్క చంద్రయ్య, పచ్చనూరి పోచయ్య,బందెల మహేందర్, దుర్గయ్య, రాధారపు గట్టయ్యలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా జి. రూప, సీనియర్ ఇన్స్‌స్పెక్టర పర్యవేక్షణలో నిర్వహించారు.

## క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి ఏల్‌పి జీయం కొప్పుల

*రామగిరి, ఫిబ్రవరి03, ప్రభాతవార్త*



ప్రతి కార్మికుడు తమకు కేటాయించిన పని స్థలాల్లో క్రమశిక్షణ పాటిస్తూ, నిరంతరంగా రక్షణ సూత్రాలను పాటిస్తూ విధులను నిర్వహించాలని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు జీయం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని ఏఎల్‌పి ఏరియాలో విధులు నిర్వహిస్తూ ఇటీవలే అనారోగ్య కారణాలతో మెడికల్ ఆన్‌ఫిట్ అయ్యిన నలుగురు (ఒక మహిళ) మొత్తం అయిదుగు కార్మికుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక పత్రాలను జీయం కొప్పుల అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిత్యం క్రమం తప్పకుండా విధులకు హాజరైతూ, క్రమశిక్షణతో పాటు రక్షణలు సూత్రాలను తూచా తప్పకుండా పాటిస్తూ విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. అనంతరం నలుగురికి ఏఎల్‌పి గనికి పోస్టింగ్, మహిళకు ఆర్జీ3కి పోస్టింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, ఏఎల్‌పి ఎస్ఓటూ జీయం భైద్య, ఏరియా ఇంజనీరు సీతారామం, ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మినారాయణ, చంద్రశేఖర్, మారుతి, నాగేశ్వర రావు, సుధాకర్, తదితర అధికారులున్నారు.

# కళ్యాణానికి ముస్తాబైన శ్రీగోవిందరాజుల స్వామి ఆలయం

- రేపు స్వామివారి కళ్యాణం





**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని ప్రహ్లాద పర్వతంపై వెలసిన శ్రీ గోవిందరాజస్వామి కళ్యాణం ఈ నెల 5వ తేదీన ఆదివారం వైభవంగా జరగనుంది. కళ్యాణానికి ఆలయాన్ని, స్వామివారిని ముస్తాబు చేశారు. ప్రతి సంవత్సరం పౌర్ణమి రోజున స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఆలయ నిర్మాణ దాత, కమిటీ శాశ్వత చైర్మన్ ఉప్పుగంటి గోవిందరావు-శోభలత ఆధ్వర్యంలో కల్యాణతంతు నిర్వహించనున్నారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయాన్ని రంగులతో ముస్తాబు చేశారు. స్వామివారి కళ్యాణానికి గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరు కానున్నారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే గోవిందరాజుల స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. దట్టమైన అటవీ ప్రాంతంలో ప్రహ్లాద పర్వతంపై వెలసిన గోవిందరాజుల స్వామి ఆలయం భక్తులను ఎంతగానో ఆకర్షిస్తుంది.

# వ్యవసాయరంగానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట

- మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్‌రావు





**కోనరావుపేట, ప్రభాతవార్త:** వ్యవసాయ రంగాన్ని సీఎం కేసీఆర్ పెద్ద పీట వేస్తున్నారని వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిర్యాల ప్రభాకర్‌రావు అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగంతో పాటు అనుబంధ రంగాలైనా పాడి పరిశ్రమ పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ పై కూడా దృష్టి సారిస్తే, ఆర్థికంగా బలోపేతం కావచ్చున్నారు. మార్కెట్ పరిధిలో మరిమడ్ల, మామిడిపల్లి, వెంకట్రావుపేట, నిజామాబాద్‌లో మార్కెట్‌ల నిర్మాణం కోసం గ్రామ పంచాయతీలు స్థలాలు కేటాయించారని, అదేవిధంగా కోనరావుపేటలో నిర్మించిన గోధాంలకు వెళ్లెందుకు తారు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. త్వరలోనే రోడ్డు నిర్మాణం చేపట్టడంతో పాటు స్థలాలు కేటాయించిన గ్రామాల్లో ప్రహారీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరైయ్యేలా కృషి చేస్తామన్నారు. ఈ శిబిరంలో 183 పాడి పశువులకు ఉచితంగా పరీక్షలు చేయడంతో పాటు వైద్యం అందించారు. రైతులకు ఉచితంగా మందులను అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మాట్ల అశోక్, ఎంపీటీసీ రేణుక,వార్డు సభ్యులు, కమిటీ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# పేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇవ్వాలి

- వేములవాడలో ప్రజా సంఘాల ధర్నా



**వేములవాడ, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా పేదలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం పేదలందరికీ ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇవ్వాలని కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టిస్కైలాబ్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో వేములవాడ సినారె కళామందిర్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ప్రదర్శన మహాధర్నా నిర్వహించారు. అనంరతం కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టిస్కైలాబ్ బాబు మాట్లాడుతూ వాస్తవ లబ్ధిదారులను పారదరశకంగా ఎంపికచేసి ఇండ్ల స్థలం లేని వారికి 120 గజాల ఇంటి స్థలం కేటాయించి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో గృహ నిర్మాణానికి అత్యధిక నిధులు కేటాయించాలన్నారు. అర్హులను గుర్తించి ఇంటి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలన్నారు. ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్ల సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 9న ఛలో హైదరాబాద్‌కు పేదలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మూషం రమేష్, గుర్రం అశోక్, గురజాల శ్రీధర్, అన్నల్‌దాస్ గణేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామంచ అశోక్, ముక్తికాంత అశోక్, కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సూరం పద్మ జవ్వాజి విమల, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాబు, ఎన్‌పిఆర్‌డి నాయకులు పర్శరాం, ఐద్వా పట్టణ నాయకురాలు లావణ్య, వనజ తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ వ్యాధిపై అవగాహన

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ ఆదేశాల మేరకు సింగరేణి ఆసుపత్రి డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై జివిటిసిలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఏరియా ఆరోగ్య అధికారి డాక్టర్ ఎన్.సుమన్ క్యాన్సర్ లక్షణాలు, నివారణ చర్యలపై వివరించారు. కార్యక్రమంలో జివిటిసి ట్రైనీ ఎంప్లాయీస్ పాల్గొన్నారు.

# దేశానికి దిక్సూచిగా తెలంగాణ ప్రభుత్వం

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సంక్షేమ పథకాలతో దేశానికే దిక్సూచిగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తోందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గురువారం రాత్రి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 16 మంది షాదిముబారక్ లబ్ధిదారులకు 16,01,856 రూపాయల విలువజేసే చెక్కులతోపాటు సిఎం కెసిఆర్ చిత్రం, నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలిపి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆనందాన్ని నింపేందుకు సిఎం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత పేదింటి యువతుల పెళ్లిళ్ల భారం కావద్దని కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశ పెట్టి పేద కుటుంబాలకు సిఎం కెసిఆర్ పెద్దన్నగా నిలుస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్, ధరణి స్వరూప, సాగంటి శంకర్, పాముకుంట్ల భాస్కర్, కో ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను రఫీక్, నాయకులు సలీం బేగ్, రాకం వేణు, పిల్లి రమేష్ తదితరులున్నారు.

## మధ్యాహ్న భోజన వసతి కల్పించాలని జడ్పి చైర్మన్‌కు వినతి



**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** మండలంలోని గుండారం గ్రామంలో గల కమాన్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మధ్యాహ్న భోజన వసతి కల్పించాలని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌కు ఎంపిపి రాచకొండ లక్ష్మి శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు. గుండారంలో జరిగిన ఓ వివాహ కార్యక్రమానికి హాజరైన జడ్పి చైర్మన్‌కు ఈ సందర్భంగా ఎంపిపి, స్థానిక సర్పంచ్ ఆకుల ఓదెలుతో కలిసి విన్నవించారు. వినతి అందించిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ రాచకొండ చంద్రమౌళి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, నాయకులు రాచకొండ రవి, దామెర సంపత్, దండె కిషన్ తదితరులున్నారు.

# పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతన రైసస మండల కోర్డినేటర్

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల రైతు బంధు సమన్వయ సమితి నూతన కోఆర్డినేటర్‌గా పెనుకుల తిరుపతి పదవీ బాధ్యతలు శుక్రవారం రోజున మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో స్వీకరించారు. నూతన కోఆర్డినేటర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రైసస పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, రైతులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రంజిత్‌కుమార్, రైతు బంధు సమన్వయ సమితి జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి ఎండీ ఫరీదుద్దిన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, నాయకులు ముక్కెర సదానందం, బెజ్జంకి రాంబాబు, ముస్కుల కిష్టారెడ్డి, రెంటాల ఉమామహేశ్వర్‌రెడ్డి, రాజు, నరసింహచారి పాల్గొన్నారు.



# నాణేల, నోట్ల వెంకన్న...!

**- పాత తరం విదేశాల నోట్లు, నాణేల సేకరణ**
**- సుమారు 30దేశాలకు పైగా నోట్లు, నాణేల సేకరణ**
**- ఆదర్శంగా నిలుస్తున్న వెంకటేశ్వర్లు**

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** నేటి కంప్యూటర్ యుగంలో పాతతరం పనులు, సామాగ్రి, అలవాట్లను సమాజం మరిచిపోయింది. ఎప్పుడో పురాతన కాలంలో జరిగిన విషయాలు, వస్తువులు ఇప్పుడు కనిపిస్తే ఓ ఆశ్చర్యం లాగా చూస్తు ఉండడం ఇప్పటి తరం ప్రజల లక్షణం. తరాలు ఎన్ని మారినా తనకంటూ ఓ ప్రత్యేకతను చాటడానికి వెంకటేశ్వర్లు తన వ్యక్తిగత విషయంలో డబ్బులను వెచ్చించి వినూత్న పద్దతిలో ప్రాచీన వ్యవస్థను ప్రజలకు చెప్పడానికి పాత నాణేలు, నోట్ల సేకరణ చేసి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. వివరాల్లోకి వెళితే మల్లాపూర్ మండల కే ంద్రానికి చెందిన ఎగ్గారపు వెంకటేశ్వర్లు వృత్తిరీత్యా మెట్‌పల్లి పట్టణంలో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. జీవన ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన దుబాయ్, మస్కట్ తదితర దేశాలకు వెళ్ళి జీవనం సాగించాడు. ఈక్రమంలో తనకు వినూత్నవమైన ఆలోచన కలిగి దుబాయ్, మస్కట్, సౌది, బెహరెన్, కువైట్, అమెరికా, చైనా, యుఏఈ, యూరప్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, బ్రిటన్, పాకిస్తాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్ తదితర దేశాలకు సంబంధించిన సుమారు 30దేశాలకు పైగా నాణేలను, నోట్లను సేకరించి ఇప్పటి తరం కోసం భద్రపరిచాడు. ఇదిలా ఉండగా క్రీస్తుపూర్వం 122లో ఢిల్లీ సుల్తాన్ అల్లావుద్దీన్ మోగల్ సామ్రాజ్యం హైదరాబాద్ నైజాం నవాబులు నోట్లు, ప్రాచీన పద్దతుల్లో టంక, అన,



ఇండియా నయా పైసా నుంచి సుమారు 100రూ.ల నాణెం సేకరించి తమ అభిరుచిని చాటుకున్నాడు. నాణేలు, నోట్లు సేకరించడంతో పాటు అప్పటి వాటి చరిత్రను కూడా చదివి ప్రజలందరికి చెబుతుంటాడు. ఇప్పటి వరకు ఆయన దగ్గర బిట్ నాణేలు ఆరు, వివిధ దేశాల నాణేలు 300కు పైగా, 107 దేశాల నోట్లు సేకరించాడు.

**యువతకు నాణేల, నోట్లపై అవగాహన కల్పిస్తా : వెంకటేశ్వర్లు**

జీవన ప్రయాణంలో చాలా కష్ట, నష్టాలు అనుభవిస్తూ నా అభిరుచిలో భాగంగా ఎంతో సమయం వెచ్చించి ఇష్టపడి వివిధ దేశాల నుండి కరెన్సీ సేకరణ చేశాను. భావి తరాలకు వాటి విలువలు తెలియజేయడానికి నా అనుభవంతో సేకరించిన నాణేలు, నోట్లను చూస్తే ఎంతో సంతృప్తి కల్గుతుంది. ఇట్టి సేకరించిన నాణేల,నోట్ల గురించి పాఠశాలల్లో ప్రదర్శించి విద్యార్థులకు, యువతకు వాటి గురించి వివరించి పాత తరంపై అవగాహన కల్పిస్తాను.







## కళాతపస్వి,దర్శకులు కె.విశ్వనాథ్ మృతిపట్ల
# మంత్రి కొప్పుల ఈశ్వర్ సంతాపం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నరుడి బతుకు నటన.... ఈశ్వరుడి తలపు ఘటన.... ఆ రెండి నట్ట నడుమ నీకెందుకింత తపన.. వెండి తెరకు కళాతపస్వి,కళల కోసం తపించే,కె.విశ్వనాథ్ లేరనే వార్త సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను చాలా కలిచివేసిందని,వారు విశ్వనాథ్ అభిమానిని,వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని,ఈశ్వరుడు సద్గతి ప్రసాదించాలని ప్రార్థిస్తూ,భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని మంత్రి కోరుకున్నారు.

## కంటి వెలుగు పరిశీలించిన
# మున్సిపల్ చైర్మన్



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని రెండవ వార్డులో జరుగుతున్నటువంటి కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ ఇంచార్జీ చైర్మన్ గోలి శ్రీనివాస్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందితో పాటు లబ్ధిదారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని సూచించారు. అనంతరం మొదటి సారి తమ వార్డుకు వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని ఇంచార్జీ చైర్మన్ గోలి శ్రీనివాస్‌ను స్థానిక కౌన్సిలర్ బద్దం లతా జగన్మోహన్‌రెడ్డి శాలువాతో సన్మానించి,సీటు తినిపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పంబాల రాంకుమార్,తోట మల్లికార్జున్,బొడ్ల జగదీష్,బద్దం లతా జగన్మోహన్‌రెడ్డి,నాయకులు బంబారి నరేంధర్,జగన్‌మోహన్‌రెడ్డి,మల్లేషం,తదితరులు పాల్గొన్నారు.

# ఏఎల్‌పి గనిని సందర్శించి డైరెక్టర్ ఎన్‌వికె



**రామగిరి,ఫిబ్రవరి3, ప్రభాతవార్త:** రామగిరి మండలంలోని ఏఎల్‌పి గనిని శుక్రవారం డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, జీయం కొప్పుల వెంకటేశ్వర్లుతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా గనిలో ఉత్పత్తి ఉత్పదకతపై చర్చించారు. అదే విధంగా గనిలో రక్షణతో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో కలిసికట్టగా కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో రామగుండం సేఫ్టీ జీయం సాంబయ్య, క్వాలిటీ జీయం వెంకటేశ్వర్లు, ఎస్ఓటూ జీయం భైద్య, ప్రాజెక్టు అధికారి కొలిపాక నాగేశ్వర్ రావు, ఏరియా ఇంజనీరు సీతారామం, ప్రాజెక్టు ఇంజనీరు రఘురామ్, గని మేనేజర్ కొండెం జనార్ధన్ జనార్ధన్, ములుకుంట్ల తిరుపతి, తదితరులున్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి

**- జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత మావురం మల్లికార్జున్ రెడ్డి**

**చొప్పదండి ప్రభాతవార్త:** నేటి ఆధునిక కాలంలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకుంటే నాణ్యమైన ఎదుగుదలతో కూడిన పంటలను తీయవచ్చునని జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత మావురం మల్లికార్జున్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని దేశాయిపేట గ్రామంలోని ఆయన సొంత వ్యవసాయ క్షేత్రాన్ని కార్పొర్ సద్గురు పౌండేషన్, పోలాసా వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు 50 మంది యువరైతులు సందర్శించగా రైతులకు ఆయన పంటలు వేసే విధానంపై అవగాహన కల్పించి మాట్లాడారు. వ్యవసాయం ద్వారా భూమి యొక్క సేంద్రియ కర్బానాన్ని పెంచడానికి అవలంబించవల్సిన పద్ధతి పాలేకర్ గారి పద్ధతి సివిఆర్ పద్ధతి తదితర వివరాలను రైతులకు వివరించారు. సస్యరక్షణ చర్యలను ఏ విధంగా చెపట్టాలనే అంశంపై యువ రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. తడి పోడి పద్ధతి ద్వారా చెపట్టే విధానాలను వివరించారు. సమీకృత వ్యవసాయం ద్వారా ఆదాయం రెట్టింపు చేసుకునే మార్గాలు తెల్సుకునే విధానంలో భాగంగా ఐదు రోజుల శిక్షణ ఇవ్వగా శుక్రవారం రోజు మల్లికార్జున్ రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని పలువురు రైతులు శాస్త్రవేత్తలు సందర్శించారు. తాను వ్యవసాయ రంగంలో అవలంబిస్తున్నటువంటి పద్దతలను రైతులకు అవగాహన కల్పించారు. మొగి పురుగుతీవ్రతను అరికట్టేందుకు పద్దతులను వివరించారు.



# బసంతనగర్ ఎయిర్ పోర్టు నిర్మాణం కలగానే మిగిలేనా ?

**పాలకుర్తి, ప్రభాతవార్త:** తాజాగా కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి జనరల్ వికె సింగ్ తెలంగాణలో కేవలం మూడు ఎయిర్ పోర్టుల నిర్మాణానికే సాధ్యమవుతుందని చెప్పడంతో బసంతనగర్ విమానాశ్రయం కలగానే మిగిలేనా అనే ప్రశ్నలు పాలకుర్తి మండలంలో తలెత్తుతున్నాయి. సుదీర్ఘ కాలంగా బసంతనగర్‌లో విమానాశ్రయం నిర్మాణం అవుతుందనే ఆశలు అందరిలో ఉండేవి. ఇందులో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం బసంతనగర్‌లో ఎయిర్ పోర్టు నిర్మాణంకు సర్వేలను చేపట్టింది. ముమ్మరంగా సర్వేలు కొనసాగాయి. ఢిల్లీ నుంచి ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు కూడా బసంతనగర్‌కు వచ్చి సర్వేలు నిర్వహించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇక విమానాశ్రయం ఏర్పాటు తథ్యం అనుకుంటున్న ఈ దశలో కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి జనరల్ వికె సింగ్ చేసిన ప్రకటనతో ఈ ప్రాంత ప్రజల్లో ఆశలు ఆవిరయ్యాయి. బిఆర్ఎస్ ఎంపీలు వెంకటేష్ నేత, ఎం.కవిత, రంజిత్ రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా వికె సింగ్ వరంగల్, జక్రాన్‌పల్లి, ఆదిలాబాద్‌లో మాత్రమే ఎయిర్ పోర్టుల అభివృద్ధి సాంకేతికంగా సాధ్యమవుతుందని స్పష్టం చేయడం జరిగింది. పెద్దపల్లి జిల్లా బసంతనగర్‌లో బ్రౌన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు అభివృద్ధి చేయాలని



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించడం జరిగిందని, అయితే సాంకేతికంగా జరిపిన అధ్యయనాల్లో కేవలం మూడు ఎయిర్ పోర్టుల నిర్మాణాలకే పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వికె సింగ్ లోక్ సభలో స్పష్టం చేశారు. పారిశ్రామిక ప్రాంతమైన పెద్దపల్లి జిల్లాలో ఎయిర్ పోర్టు నిర్మాణం అవుతుందని ఎదురు చూసిన పలువురిని కేంద్ర మంత్రి ప్రకటన నిరాశ పరిచింది.

## రాజన్న సేవలో పలువురు ప్రముఖులు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. పుష్ప తెలుగు సినిమా నటుడు శత్రు, తెలుగు సినిమా ప్రముఖ హాస్యనటి శ్రీలక్ష్మిలు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించి స్వామివారి ప్రసాదం అందజేశారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

**- రూరల్ ఎస్ఐ నాగరాజు**

**- అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్‌లు, జేసీబీ సీజ్**

వేములవాడ, ప్రభాతవార్త



ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే చర్యలు తప్పవని వేములవాడ రూరల్ ఎస్ఐ నాగరాజు హెచ్చరించారు. వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామ శివారులో చెరువు నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారనే సమాచారం మేరకు రెండు ట్రాక్టర్లు, ఒక జేసీబీని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సంబంధిత అధికారుల నుండి అనుమతి పత్రాలు లేకుండా మట్టిని అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

## ఎఎంసి చైర్మన్‌కు సన్మానం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ ఎఎంసి నూతన చైర్మన్ దాసరి రాజలింగు, వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లులకు పలువురు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి శుక్రవారం అభినందనలు తెలిపారు. అనంతరం వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. నూతనంగా చైర్మన్, వైస్ చైర్మన్‌గా దాసరి రాజలింగు, గుర్రం లక్ష్మిమల్లు నియమితులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సన్మానించిన వారిలో మాజీ సింగల్ విండో చైర్మన్ బాద్రపు మల్లేష్, మాజీ ఎంపిటిసిలు ఏలువాక ఓదెలు, దేవీ లక్ష్మినర్సయ్య, బాకం రాజేశం, కొండ శ్రీనివాస్ తదితరులున్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన సెస్ డైరెక్టర్

వీర్నపల్లి, ప్రభాతవార్తః



వీర్నపల్లి మండలం కంచర్లలో మాజీ ఉపసర్పంచి మాచర్ల వెంకటేశం కుమార్తె వివాహానికి సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం శుక్రవారం హాజరయ్యారు. నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు మాచర్ల హరీష్, సర్పంచి, భారాస కార్యకర్తలు తదదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

రుద్రంగి, ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలో వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ:గా ర్దురంగి మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగం స్వరూప మహేష్, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, రైతుబంధు సమితి అధ్యక్షులు కేసిరెడ్డి నర్సారెడ్డి, మంచె రాజేశం, కొమిరె శంకర్, చెప్యాల గణేష్, గొళ్ళెం నర్సింగ్, తలారి నర్సయ్య, పోగుల నర్సయ్య, పాల నర్సయ్య, దయ్యాల నారాయణ, సింగారపు గంగారెడ్డి, పూదరి శ్రీనివాస్, కాదాసు లక్ష్మణ్, సింగారపు గంగరాజం, దాసరి గంగరాజం, బోయిని చంద్రయ్య, బొడ్డు మల్లయ్య, ఈర్ణం రాజేశం, కోడిగంటి శ్యామ్, గసికంటి కొండయ్య, ఇప్ప మల్లేశం, అచ్యుత్, అంబటి రాములు, దయ్యాల పెద్దులు, లావుడ్య మోహన్, ఉద్యారపు మోహన్, నేరెళ్ల శ్రీను, రాగుట్ల నరేష్, లింగాల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



విద్యార్థులు కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్ ఉంటుందని కమాన్‌పూర్ ఎంపిపి రాచకొండ లక్ష్మి అన్నారు. పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో కమాన్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మోటివేషన్ అండ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపిపి రాచకొండ లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆర్గనైజర్లు మనోజ్, శ్రవణ్ అవినాష్ విద్యార్థులకు మోటివేషన్, తదితర అంశాలపై తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, గుండారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దండె కిషన్, నాయకులు దండె ప్రవీణ్, జూనియర్ కళాశాల అధ్యాపకులు తదితరులున్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపీపీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలో ఎంఆర్‌జిఈఎస్ నిధులనుండి వచ్చిన 10లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, జిల్లా రైతుబంధు సమితి కన్వీనర్ కాసర్ల అనంతరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత రహదారులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కాసర్ల అంజలి, జడ్పీటీసీ మినుపాల స్వరూపప్రకాష్‌రావు, ఎంపీటసీ నిర్మలా ఓదెలు, రాజు, బొంకూరి ఐలయ్య, శ్రీనివాస్‌రావు, గ్రామనాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం సనుగుల గ్రామంలో ఆరుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సర్పంచ్ లింగంపల్లి కరుణాకర్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లయ్యలు ప్రజాప్రతినిధులతో కలిసి శుక్రవారం



పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసన సభ్యులు డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో సనుగుల గ్రామానికి చెందిన ఆరుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లక్ష రూపాయలు ఆర్థికసాయం మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్‌లు తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్‌రావు, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, ఏఎంసి చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అబ్రహం, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

ముస్తాబాద్, ప్రభాతవార్త :



ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఫిబ్రవరి 6 నుండి జరిగే హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రతి గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాలను ప్రాజెక్టులను వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో చావో రేవో అనే విధంగా కష్టపడి కాంగ్రెస్ పార్టీని గద్దెనెక్కిచ్చే వరకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ తండాకు చెందిన పలువురు యువకులు డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, జిల్లా నాయకులు బుర్ర రాములు, శ్రీనివాస్, కొండం రాజిరెడ్డి, పెద్దిగారి శ్రీనివాస్, ఎంపిటిసి శ్రీనివాస్, మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఓరుగంటి తిరుపతి, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎఎంసి చైర్మన్‌కు సన్మానం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

కమాన్‌పూర్ ఎఎంసి నూతన చైర్మన్ దాసరి రాజలింగు, వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లులకు పలువురు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు



పుష్పగుచ్చాలు అందజేసి శుక్రవారం అభినందనలు తెలిపారు. అనంతరం వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. నూతనంగా చైర్మన్, వైస్ చైర్మన్‌గా దాసరి రాజలింగు, గుర్రం లక్ష్మిమల్లు నియమితులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సన్మానించిన వారిలో మాజీ సింగల్ విండో చైర్మన్ బాద్రపు మల్లేష్, మాజీ ఎంపిటిసిలు ఏలువాక ఓదెలు, దేవీ లక్ష్మినర్సయ్య, బాకం రాజేశం, కొండ శ్రీనివాస్ తదితరులున్నారు.

# యూత్ కాంగ్రెస్ ఉద్యమాలతోనే నిరుద్యోగులకు మార్కులు

## -యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



యూత్ కాంగ్రెస్ బరి తెగించి చేసిన పోరాటాల కారణంగానే పోలీసు అభ్యర్థులకు న్యాయం జరిగిందని యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి నియోజక వర్గ అధ్యక్షుడు పూదరి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడారు. పోలీస్ రిక్రూట్మెంట్ తప్పిదం వల్ల ఎస్ఐ, కానిస్టేబుల్ రాత పరీక్షల్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, అర్హత గల వారికి ఏడు మార్కులు కలపాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల అభ్యర్థులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందని తెలిపారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి ఇచ్చిన పిలుపుతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లోనూ ధర్నాలు, రాస్తారోకోలు, ప్రభుత్వ దిష్టిబొమ్మల దగ్ధం, ఎస్పీ, డిజిపి కార్యాలయం ముట్టడి, కలెక్టర్‌కు మెమోరండం సమర్పించడం, కెసిర్ అధికారిక నివాసం ప్రగతి భవన్ సైతం ముట్టడించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర గవర్నర్‌ను కలిసి సమస్యను ఆమె దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. యూత్ కాంగ్రెస్ చేసిన అలుపెరగని పోరాటంతో రాష్ట్ర ప్రభుత్వంలో వణుకు ప్రారంభమై, అభ్యర్థులకు 7 మార్కులు కలపడం జరిగిందని అన్నారు. ఇదే స్ఫూర్తితో బిఆర్ఎస్ పార్టీని వెంటాడి అవినీతిని దునుమాడుతామని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు పెర్క సంతోష్ పెనుగొండ ప్రణయ్, ఈర్ల ప్రవీణ్, ప్రదీప్ తదితరులున్నారు.

## నేడు టిజిఎల్‌బికెఎస్ మహాసభలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో నేడు ఐఎఫ్‌టియు అనుబంధ టిజిఎల్‌బికెఎస్ మహాసభలు జరుగుతాయని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.క్రిష్ణ తెలిపారు. మహాసభల విజయవంతం కోసం సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1, 11వ గనులకు చెందిన కార్మికులను ఆయన శుక్రవారం కలిశారు. పెద్ద సంఖ్యలో కార్మికులు మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులను కలిసిన వారిలో ఈ.నరేష్, కోండ్ర మొగిలి, సిహెచ్.అబేద్నెగో తదితరులున్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే సతీష్ తనయుడి పుట్టిన రోజు వేడుకలు

చిగురుమామిడి, ప్రభాతవార్త




హుస్నాబాద్ నియోజక వర్గ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ తనయుడు ఒడితెల ఇంద్రనీల్ పుట్టిన రోజు వేడుకలు చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్ధరాత్రి 12గంటలకు శుక్రవారం రోజున వారి నివాసం సింగాపూర్‌లో కేక్ కట్ చేయించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తామందరము నిరంతరం ఆరాధించే, అభిమానించే ఎమ్మెల్యే సతీష్‌కుమార్ కుటుంబం ఎల్లప్పుడు ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ అభిషేక్‌రెడ్డి, కంప అశోక్, తాటికొండ సందీప్‌రెడ్డి, ఆదిత్య, సిద్ధు, చందు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకుల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.




ముత్తారం మండలం సీతంపేట గ్రామంలోని నివాసముండే నిరుపేద కుటుంబానికి చెందిన అక్కపాక నరేష్, ఎదునూరి లక్ష్మిలకు సహాయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. చైర్మన్ మేడగోని వెంకటేష్ చేతుల మీదుగా ఈ నిత్యవసర సరుకులను వారికి అందించారు. కార్యక్రమంలో ట్రెజరర్ కోమురోజు సురేష్, సభ్యులు తక్కొగరరి కిట్టన్న, సర్పంచ్ పులిపాక నగేష్, వార్డు సభ్యులు సంపత్ తదితరులున్నారు.

## సిఎం కేసీఆర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:



అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో శుక్రవారం సిఎం కేసీఆర్ అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనడానికి వచ్చిన సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో సిఎం కేసీఆర్‌ను ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన్నారు.

## కళా తపస్వీ మృతి పట్ల కోలేటి దిగ్భ్రాంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ప్రహుక దర్శకులు, కళా తపస్వీ కె.విశ్వనాథ్ మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి తెలుగు సినీ రంగానికి తీరని లోటని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, భారతీయ కళలను తన సినిమాల ద్వారా గుర్తింపు తీసుకు వచ్చిన కళాతపస్వీ భౌతికంగా లేకపోయినప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా గుర్తుంటారని తెలిపారు. శంకరాభరణం, స్వాతిముత్యం, ఆపద్బాంధవుడు, సిరివెన్నెల వంటి సినిమాలను తీసిన విశ్వనాథ్ సినీ సాహిత్యానికి, సంప్రదాయాలకు, కళలకు ఎనలేని ప్రతిష్ట తెచ్చారని కొనియాడారు. ఇటీవల విశ్వనాథ్‌ను కలిసిన సందర్భంగా ఆయన భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గురించి చెప్పిన విషయాన్ని దామోదర్ గుర్తు చేసుకున్నారు. కళాతపస్వీ కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

### - మండల ప్రత్యేకాధికారి ప్రవీణ్ రెడ్డి

ముత్తారం, ప్రభాతవార్త.



కంటి సమస్యలతో బాధ పడుతూ ప్రైవేట్ ఆసుపత్రులో చికిత్స చేయించుకోలేని పేద ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి ప్రవీణ్ రెడ్డి సూచించారు. శుక్రవారం ముత్తారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరం నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, మండల వైద్యాధికారి అమరేందర్, పంచాయతీ కార్యదర్శి కుమార్, వైద్య సిబ్బంది వీరేశం, శ్రీనివాస్ తదితరులున్నారు.




## సెస్ గ్రామ ప్రతినిధుల ఎన్నిక

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండల ధర్మారం గ్రామానికి చెందిన కొమ్ము ఎల్లయ్య, బాపురెడ్డిలు సెస్ గ్రామ ప్రతినిధులు ఎన్నికైనట్లు సర్పంచ్ గున్నాల అరుణ తెలిపారు. నూతనంగా ఎన్నికైనా ప్రతినిధులు మాట్లాడుతూ స్థానికులు కరెంట్ కష్టాలు లేకుండా మెరుగైనా సేవలందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్,ఏఈ పృథ్వీ,నాయకులు గున్నాల లక్ష్మన్, పొట్లపల్లి గోపాల్‌రావు, సిద్ధంశెట్టి శ్రీనివాస్‌లు ఉన్నారు.

## ఆయిల్ ఫాం సాగుతో రైతులకు లాభాల పంట

### -- జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత

జమ్మికుంట, ప్రభాత వార్త:



రైతులు ఆయిల్ ఫాం సాగుతో అధిక లాభాలు పొందవచ్చునని జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత అన్నారు. పెద్దంపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఆయిల్ ఫాం సాగులో భాగంగా పెద్దంపల్లి గ్రామంలో శుక్రవారం మండ వెంకటరాజం అనే రైతు 6 ఎకరాల 24 గంటల భూమిలో ఆయిల్ ఫాం మొక్కలను జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్ నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో మొక్కలు, డ్రిప్ సిస్టం ఇస్తుందని, మూడుసంవత్సరాల వరకు అంతర పంటలు వేసుకోవచ్చని, ప్రభుత్వం మూడెళ్ళ కాలానికి గాను సంవత్సరానికి ఎకరాకి 4200 చొప్పున చెల్లిస్తుందని తెలిపారు. ఔత్సాహిక రైతులు ఈ పంటను వేసుకోవడానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, పెద్దంపల్లి సర్పంచ్ ఇల్లందుల అన్నపూర్ణ రామరాజు, జగ్గయ్యపల్లి సర్పంచ్ వంశీధర్ రావు, మాచనపల్లి ఎంపిటిసి రాజు రావు, ఏఈవో లక్ష్మణ్, హార్టీకల్చర్ ఆఫీసర్ ఐలయ్య, ఫీల్డ్ ఆఫీసర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం మచ్చుపేట నుంచి బహుగుళ్ల దేవస్థానం వరకు సిసి రోడ్డు నిర్మాణం కోసం రూ.2.50కోట్ల నిధుల మంజూరు చేయించిన మంథని ఎమ్మెల్యే, ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు మచ్చుపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణం కోసం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కలిసి విన్నవించగా, నిధులు మంజూరు చేశారు. నిధుల మంజూరుకై కృషి చేసిన మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు మచ్చుపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు స్థానిక బస్టాండ్ వద్ద కృతజ్ఞతలు తెలియజేస్తూ, హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోవిందుల ఆనంద్, దుండె రాజేశం, దుండె రాజేందర్, బొడ్డు రవి తదితరులున్నారు.

# షణ్ముక ఆసుపత్రిలో ఆడపిల్ల పుడితే ఉచిత వైద్యం

**- ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సమక్షంలో ప్రకటించిన ఆసుపత్రి యాజమాన్యం**

**... ఆసుపత్రి యాజమాన్యంను అభినందించిన ఎమ్మెల్యే**

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలో ఇటీవల నూతంగా ప్రారంభించిన షణ్ముక ప్రైవేటు ఆసుపత్రిలో ఆడపిల్ల పడితే ఉచిత వైద్యం అందిస్తామని శుక్రవారం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సమక్ష్యంలో ఆసుపత్రి యాజమాన్యం ప్రకటి ంచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ ఆడపిల్ల భారమనుకునే ఈరోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆడపిల్ల పుడితే 13 వేలు, కేసిఆర్ కిట్, ఆడపిల్ల పెళ్లి చేసుకుంటే రూ. 1లక్షల116, ఒంటరి మహిళలకు రూ. 2016, వృద్ధులకు రూ. 2016 అదే విధంగా రాష్ట్రంలో కస్తూర్బా గురు కులాలు, జ్యో తి బాపులే గురుకు లాలు ఏర్పాటు చేసి ఆడపిల్లల చదువు కో సం ఎంతో కృ షిచేస్తున్నారని అ న్నారు. సీఎం కేసిఆర్ ఇన్ని రకాలుగా ఆడ పిల్ల లను ప్రోత్స హి స్తున్న క్రమం లో కాగజ్ నగర్ పట్ట ణంలో కొత్తగా ష ణ్ముక ఆసుపత్రి యాజ మాన్యం తమ ఆసు పత్రిలో డెలివరి అయి ఆడపిల్ల పుట్టి నట్లయితే వారికి ఉచితంగా సేవలు అందిం స్తామని ముందుకు రావడం అభినందనీయమని ఆయన అన్నారు. ఇదే విధంగా మరిన్ని ప్రజలకు సేవలు అంఇంచాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని



కోరుతూ కాగజ్‌నగర్‌లో ఇంత మంచి కార్య క్రమంలో చేస్తున్న ఆసుపత్రి యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, నాయకులు గణపురం శ్రీనివాస్, చిలువేరు సత్యనారాయణ, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సుయేషా,డాక్టర్ ఎ.సుధాకర్, డాక్టర్ జి. రవికిరణ్ చైతన్య, ఆసుపత్రి యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో అభ్యాసనన సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి

**- ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

సిర్పూర్(టి),ప్రభాతవార్త :

పాఠశాల విద్యలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని వసతులు కల్పిస్తుందని గ్రామాల్లోని పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం విద్యాబోధన చేపట్టి దశల వారిగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు. శుక్రవారం సిర్పూర్(టి) మండలంలోని నవేగాం, హుడ్కిలి గ్రామాల్లో మన ఊరు మనబడి కార్యక్రమంలో మొదటి విడతలో పనులు పూర్తయిన ఆదర్శ పాఠశాలల్లో ఆయన స్థానిక సర్పంచ్‌లు పిప్రె ప్రభాకర్, నర్గేవార్ చిన్నుబాయితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సకల వసతులు కల్పించి కార్పొరేటుకు ధీటుగా నాణ్యమైన విద్యను అందించాలని బడి పిల్లల భవితకు బంగారు బాటలు వేయాలని లక్ష్యంతో సీఎం కేసిఆర్ మన ఊరు మనబడి,మన బస్తి మన బడి కార్యక్రమానికి శ్రీకా రం చుట్టారని ఎమ్మె ల్యే తెలిపారు. ఆకరి ్షణీయమైన వాతా వరణం సౌకర్య వం తమైన మౌలిక వసతులతో విద్యా ర్థులు ఉత్తమ విద ్యను అందు కుంటు న్నారని అన్నారు. పాఠ శాలలో ఏర్పా టు చేసిన మౌళిక వస తులు డ్యూ యల్ డెస్కులు, సామాగ్రి, ఫ్యాన్లు, లైట్లు, తాగు నీటి వసతి, వంటశాల, ప్రహరీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చునార్కర్ స్వర్ణ ఉమాజి, వైస్ ఎంపిపి ఈర్త సత్యం, ఎంపిటిసి ఎల్ములె అరుణ కిషోర్, చింతలమానేపల్లి ఎంపిపి డుబ్బుల నానయ్య, సర్పంచ్ యాదగిరి బ్రహ్మ య్య, ఎంపీడీఓ రాజేశ్వర్, డీఈఓ పర్శ అశోక్, ఎంఈఓ సోమయ్య, మండల కోఆప్షన్ సభ్యులు



కిజర్ హుస్సేన్, ఇటిక్యాల పహాడ్ సర్పంచ్ దేవిచంద్, మాజీ సర్పంచ్ ప్రభాకర్, ఏఈ శరత్, వార్డు సభ్యులు ఇఫాత్ హుస్సేన్, బీఆర్‌ఎస్‌ప ఆర్టీ యువ నాయకులు నర్గేవార్ రాజు, కిర్మారే తరుణ్, పాఠశాల విద్యాకమిటి చైర్మన్ సాయినాథ్, దిలిప్,ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస్, బి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు రాజ్యమే ప్రభుత్వ ధ్యేయం

జైనూర్,ప్రభాతవార్త :

రైతు రాజ్యమే ప్రభుత్వ ధ్యేయమని జల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని దుబ్బగూడా గ్రామ పంచాయతీలో ఆయా గ్రామాలకు చెందిన పది మంది రైతులకు ప్రభుత్వం ద్వారా రాయితీపై మంజూరైన మోటర్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు త్రీఫేస్ కరెంటు అందిస్తు రైతుల అభ్యున్నతికై వారికి మోటర్లు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల సమస్యలు పరిష్కరిస్తూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషిచేస్తున్న సర్పంచ్ భీంరావును కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.



## లేబర్ రిపోర్ట్ పెంచాలి

**-జిల్లా పంచాయతీ అధికారి రమేష్**

వాంకిడి,ప్రభాతవార్త :



వాంకిడి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవరాం గ్రామ పంచాయతీ అధి కారి రమేష్ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సి బ్బందికి సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామ పంచాయతీలో కనీసం 100 మంది కూలీలకు పని పెట్టాలని, ప్రతీ సీజన్ అయిపోవస్తున్నందున లేబర్ రిపోర్ట్ పెంచాలని, పనికి వచ్చిన ప్రతీ కూలీకి ఆన్‌లైన్‌లో ఎస్ఎంఎంఎస్ ఆఫ్ ద్వారా అటెండెన్స్ పంపాలని సూచించారు. సేంద్రీయ ఎరువు తయారు చేయడం ద్వారా గ్రామ పంచాయతీ ఆదాయం రావడమే కాకుండా ఆ ఎరువును నర్స రీలో అవెన్యూ ప్లాంటేషన్‌కు వాడవచ్చు అని తెలిపారు. ప్రతీ పంచాయతీ కార్యదర్శి విధిగా ఉదయమే గ్రామ పంచాయతీకి వెళ్లాలని ఉపాధి పనులపై కూలీలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధి కూలీల ఆధార్ కార్డులు వారి జాబ్‌కార్డ్‌లకు అనుసంధానం చేయాలని, ఇక నుండి కూలీలకు ఆధార్‌కార్డు అనుసంధానం ద్వారానే వేతనాలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## శివమల్లన్న ఆలయంలో ఈనెల 6న టెంకాయ విక్రయమునకు వేలం

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న దేవాలయంలో ఈనెల 18వ తేదీన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 17వ తేది నుండి 19 వరకు మూడు రోజుల పాటు జరిగే మహాశివరాత్రి జాతరను సందర్భంగా ఈనెల 6 సోమవారం రోజున టెంకాలయ విక్రయములకు బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వహణాధికారి వేణుగోపాల్ గుప్తా శుక్రవారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో బహిరంగ వేలంను దేవాదాయ ధర్మాదాయ అధికారుల సమక్షంలో మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. వేలంలో పాల్గొనే వారు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, చిరునామా ధృవీకరణ పత్రం (ఆధార్/రేషన్‌కార్డు), బ్యాంకు అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్ ప్రతులు సమర్పించాల్సి ఉంటుందని వేలం పాటకు ముందుగా రూ. 20 వేలు డిపాజిట్ రూపంలో నగుదు చెల్లించవల్సి ఉంటుందని వేలంకు సంబందించిన షరతులు ముందుగానే తెలియజేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు బహిరంగ వేలంలో పాల్గొనాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.మిగతా వివరాలకు సెల్ నెం. 9866 5173 53,9618307962కు సంప్రదించాలని తెలిపారు.

## ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా మెదిలి, వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆర్టిసి రీజినల్ మేనేజర్ జానీ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆసిపాబాద్ డిపో ఆవరణలో అద్దె బస్సు డ్రైవర్ల శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్టిసి ప్రయాణికులు దేవుళ్లు అని వారితో మర్యాదగా మెదలాలన్నారు. బస్సు నడిపే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడకూడదని, ట్రాఫిక్ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్టీసిని ఆదాయాన్ని సమకూర్చేందుకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం శ్రీధర్, అసిస్టెంట్ మేనేజర్ విశ్వనాథ్, ఎంఎఫ్ మదుసూదన్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, సేఫ్టీ వార్డెన్ రసూల్, అద్దె బస్సుల డ్రైవర్లు పాల్గొన్నారు.

## గంగాపూర్ జాతరకు ప్రత్యేక బస్సులు

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆసిఫాబాద్ డిపో ఆధ్వర్యంలో గంగాపూర్ జాతరకు ఆసిఫాబాద్ నుండి 10 బస్సులు, కాగజ్‌నగరన నుండి 8 బస్సులు, బెల్లంపల్లి బజార్, మార్కెట్ నుండి 8 బస్సులు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసిఫాబాద్ నుండి గంగాపూర్‌కు బస్సు చార్చీపెద్దలకు రూ. 60, పిల్లలకు రూ.30, కాగజ్‌నగరన నుండి గంగాపూర్‌కు చార్చీలు పెద్దలకు రూ.60, పిల్లలకు రూ. 30, బెల్లంపల్లి మార్కెట్ నుండి గంగాపూర్‌కు పెద్దలకు రూ. 70, పిల్లలకు రూ. 40 అని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అభివృద్ధి చేయలేని అసమర్థ నాయకుడు జోగురామన్న

## - బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

జోగురామన్న ఎమ్మెల్యే గెలిచి 14 సంవత్సరాలు గడుస్తున్నా సొంత మండలాన్ని అభివృద్ధి చేయలేక పోయారని బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాటానికి వస్తున్నా మీ అడపడుచుగా కార్యక్రమంలో భాగంగా జైనథ్ మండల కేంద్రంలో ముందుగా లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా సుహాసినిరెడ్డి మాట్లాడుతూ జైనథ్ మండల కేంద్రంలో అభివృద్ధి ఎక్కడ కనపడడం లేదని, 4000 కోట్లతో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే ఒకసారి మండల కేంద్రంలో తిరిగి సమస్యలు తెలుసుకోవాలని, జిల్లాలోనే పురాతన ఆలయ అయినటువంటి లక్ష్మీ నారాయణస్వామి ఆలయం అభివృద్ధికి నోచుకోలేదని, ఆలయాన్ని అభివృద్ధి చేస్తే స్థానిక యువతకి ఉపాధి దొరుకుతుందని, మిషన్ భగీరథ పేరుతో వేల కోట్లు వృథా చేశారని, ఇప్పటి వరకు ఒక్క ఇంటికి కూడా మంచినీరు అందించలేక పోయారన్నారు. జోగు రామన్న ఎమ్మెల్యేగా, మంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. వెంటనే హామీలు నెరవేర్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట జైనథ్ ఉప సర్పంచ్ రాకేష్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, చిల్క చిన్నన్న, నూకల లస్మన్న, బిక్కి సంతోష్, లక్కం రమేశ్; ప్రతాప్‌రెడ్డి, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఐటీ టవర్ నిర్మాణానికి మార్గం సుగమం కావడంతో సర్వత్రా హర్షం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలో ఐటీ టవర్ నిర్మాణానికి మార్గం సుగమం కావడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గతేడాది కిందట జిల్లా కేంద్రంలో ఐటీ కార్యకలాపాలు ప్రారంభం కావడంతో జిల్లా చరిత్రలో నూతన శకానికి నాంది పలికిందనే చెప్పుకోవచ్చు. అప్పటి నుంచి దాదాపు వంద యాభై మంది యువత స్థానికంగానే ఐటీ కంపెనీలో కొలువు చేస్తూ కెరీర్‌ను తీర్చిదిద్దుకుంటున్నారు. పట్టణంలోని భుక్తాపూర్‌లో గల తాత్కాలిక భవనంలో బీడీఎన్‌టీ కంపెనీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. అయితే ఐటీ సేవలను మరింత విస్తరింపజేసి ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పట్టణంలో ఐటీ టవర్ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు. ఇందు కోసం స్థానిక బట్టిసావర్‌లో మూడెకరాల స్థలాన్ని సైతం కేటాయించారు. తాజాగా భవన నిర్మాణానికి సంబంధించి పరిపాలన అను మతులు మంజూరు కావడంతో జిల్లా యువతలో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి కేటీఆర్ సైతం ఈవిషయమై స్పష్టమైన హామీ ఇచ్చారు. తాత్కాలిక భవనంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా కోటిన్నర రూపాయల నిధులను సైతం మంజూరు చేసి ఇక్కడి ఉద్యోగుల ఇబ్బందులను దూరం చేశారు. నలభై కోట్ల రూపాయల భారీ వ్యయంతో నిర్మించనున్న ఐటీ టవర్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు కావడంతో స్థానిక బీడీఎన్‌టీ కార్యాలయంలో సంబరాలు అంబరాన్ని తాకాయి. మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే జోగురామన్నలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి ఉద్యోగులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీడీఎన్‌టీ ఎండి ప్రణవి, హెచ్‌ఆర్ కరుణ, గాయిత్రీ, సచిన దేశ్‌పాండే పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ వార్త

## మత్స్యశాఖ ఏడీని సన్మానించిన గంగపుత్ర సంఘం సభ్యులు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో గల మత్స్యశాఖ భవనంలో శుక్రవారం బదిలీపై వెళ్తున్న మత్స్యశాఖ ఏడీని తలమడుగు గంగపుత్ర సంఘం సభ్యులు సన్మానించారు. ఆదిలాబాద్ నుంచి ఆసిఫాబాద్ జిల్లాకి బదిలీపై వెళ్తున్న మత్స్య శాఖ ఏడీ విజయకుమార్‌ను తలమడుగు గంగపుత్ర సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఏడీ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులకు స్థాన చలనం సహజమేనని రానున్న రోజుల్లో సంఘం సభ్యులందరూ ఐక్యమత్యంగా ఉండి ప్రభుత్వం అందించే అవకాశాలను పొందాలన్నారు. నా బదిలీని ఘనంగా నన్ను సత్కరించి సాగనంపుతున్న తలమడుగు గ్రామం గంగపుత్ర సంఘం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సంఘం సభ్యులు స్వామి, శ్రీనివాస్, వెంకటి, ఆశన్నలు పాల్గొన్నారు.

## ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరైన అజ్మీరా శ్యామ్ నాయక్

**ఉట్నూర్, ప్రభాతవార్త:**



మండలంలోని తాండ్ర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కేంద్రె రమేశ్ కూతురి ఎంగెజ్మెంట్ చందూరి గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీజీఓ అధ్యక్షులు అజ్మీరా శ్యామ్ నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట ఉట్నూర్ మండల నాయకులు పాల్గొన్నారు.

## విలేకరులకు కంటి పరీక్షలు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

మండలంలోని సుంకిడి గ్రామంలో రైతు వేదిక కేంద్రంలో కంటి వెలుగు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. డాక్టర్ హరీష్ ఆధ్వర్యంలో చిన్న పెద్ద వృద్ధులకు, విద్యార్థులకు యువతకు కంటి పరీక్షలు చేస్తున్నారు. శుక్రవారం మండల విలేకరులందరికీ ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి కళ్ల పరీక్షలు చేపట్టారు. ఈసందర్భంగా హరీష్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలదరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, సర్పంచ్ మహేందర్ యాదవ్ పాల్గొన్నారు.



## వలస కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**



జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వలస వచ్చి జీవనోపాధి పొందుతున్న వలక కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్మిక శాఖ, పరిశ్రమల శాఖ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారులతో వసల కార్మికుల సంక్షేమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వసల కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ప్రతీ వలస కార్మికుని వివరాలు ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని వివిధ పరిశ్రమలలో వివిధ రాష్ట్రాల నుండి వసల వచ్చిన కూలీలు పనిచేస్తున్నారని, వారి వివరాలను సేకరించి ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేయాలని, వలస కూలీల పిల్లల సంక్షేమం కోసం కృషిచేయాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఇతర అసంఘటిత రంగాలకు చెందిన కూలీలు వారి వివరాలను ఈ-శ్రమ పోర్టల్‌లోనమోదు చేసుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సమ్మక్క-సారలమ్మ జాతర ఉత్సవాలు

**ముధోల్, ప్రభాతవార్త :**



గ్రామీణ ప్రజల ఆరాధ్యదైవమైన శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర ఉత్సవాలు శుక్రవారం రోజు ఘనంగా ముగిశాయి. ముధోల్ మండలంలోని ఎడ్‌బిడ్ తండాలోని సమ్మక్క-సారలమ్మ ఆలయం వద్ద వన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి భక్తులు బంగారం(బెల్లం) సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. దేవాలయ స్థాపకులు రేణుకమ్మ, ఆలయ ధర్మకర్త జాదవ్, దేవాలయ మేనేజ్‌మెంట్ సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధం

**వీర్నపల్లి, ప్రభాతవార్త:**

ప్రమాదవశాత్తు పూరిగుడిసె దగ్ధమైన ఘటన వీర్నపల్లి మండలం రంగంపేటలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యు లు తెలిపిన వివరాల ప్రకారం... కుమ్మరి మహేష్ కుటుంబ సభ్యులు దళిత బంధు పథకంలో వచ్చిన ఫాస్టుఫుడ్ సెంటర్‌ను నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. రోజువారిగానే హోటల్ తెరిచేందుకు వెళ్లారు. సుమారు 9 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి గుడిసె పూర్తిగా కాలిపోయింది. గుడిసెలో దాచుకున్న రూ. 1 లక్ష సరకులు, రూ. 1.50 వేల నగదుతోపాటు విలువైన సామాగ్రి కాలిపోయినట్లు బాధిత కుటుంబ సభ్యులు ఆదేవన వ్యక్తం చేశారు. నష్టపోయిన తమను ప్రభుత్వం

# అభివృద్ధి పనుల లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

కలెక్టరేట్, ప్రభాతవార్త:



జిల్లా చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి పనుల లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమితో కలిసి జిల్లాలోని లక్షెట్టిపేట మండలం గుల్లకోట గ్రామంలో మన ఊరు-మన బడి కార్యక్రమం, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, చందారం గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరం, మన ఊరు-మన బడి పాఠశాల పనులు, వైకుంఠధామం(శ్మశానవాటిక), కంపోస్ట్ షెడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మన ఊరు -మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టి అన్ని మౌళిక సదుపాయలు కల్పిస్తూ విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో పాఠశాలల్లో వంటశాల, భోజ నశాల, త్రాగునీరు, అదనపు గదులు, మూత్రశాలలు, విద్యుత్, బెంచీలు ఇతరత్రా అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పల్లెప్రగతి కార్యక్రమంలో గ్రామాలలో పారిశుద్ధ్య కార్య క్రమాలు చేపట్టి అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, నివాస ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేసట్టడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా పచ్చదనాన్ని ప్రోత్సహించే విధంగా పల్లెప్రకృతి వనాలు ఏర్పాటు చేసి మొక్కలను నాటి సంరక్షించడం జరుగుతుందని, పల్లెప్రకృతి వనాలలో నాటిన మొక్కల పెరుగుదలను పర్యవేక్షిస్తూ అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. క్రీడారంగాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం చేపట్టిన క్రీడా ప్రాంగణాల ఏర్పాటులో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సాధించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాలలో ఎంపిక చేసిన క్రీడా ప్రాంగణాల ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగంగా ప్రతి నిత్యం ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ఈ చెత్తలో ఉపయోగపడే వాటిని కంపోస్టు షెడ్డుకు తరలించి సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజల కంటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు 2వ విడుత కార్యక్రమాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని, ఇందు కొరకు జిల్లాలో 40 కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేసి ప్రతి రోజు 9గం॥ల నుండి సాయంత్రం 4గం॥ల వరుకు నిర్వహించడం జరుగుతుందని అవస రమైన వైద్యులను, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. కంటి వెలుగు శిబిరాలను 18సం॥లు నిండిన ప్రతి ఒక్కరు వినియోగించుకునే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి ఫణిందర్, మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాధికారి, మండల పంచాయతీ అధికాలరులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో విద్య రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

**-ఏఐఎస్‌బి మంచిర్యాల జిల్లా కార్యదర్శి అల్లి సాగర్ డిమాండ్**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



ఫిబ్రవరి 5న జరుగుతున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశంలో విద్య రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఈ రోజు బెల్లంపల్లి పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించి అఖిల భారత విద్యార్థి బ్లాక్ సమావేశంలో జిల్లా కార్యదర్శి అల్లి సాగర్ మాట్లాడుతూ విద్య రంగానికి నిధులు లేక విద్యను మొత్తం తుంగలో తొక్కేసే విధంగా నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. కావున వచ్చే విద్యా సంవత్సరానికి సరిపడా నిధులు కేటాయించాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ మంచిర్యాల జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 3500 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని అన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి స్కాలర్‌షిప్ విడుదల లేక విద్యార్థులకు చదువు దూరమవుతుందన్నారు. అలాగే ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు స్కాలర్‌షిప్ లేక విద్యార్థులను ఫీజులు కట్టే వరకు హాల్ టికెట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురు చేస్తున్నారని, విద్యార్థులకు స్కాలర్‌షిప్ లేక విద్యార్థుల చదువు దూరమయ్యే అవకాశాలు చాలా పెద్ద ఎత్తున ఉన్నాయని, రాష్ట్ర బడ్జెట్‌ల్లో విద్య రాంగానికి 30 శాతం కేటాయించకపోతే ప్రదర్శనలు నిర్వహిస్తామని అన్నారు. ఏఐఎస్‌బి రాష్ట్ర కమిటీ పిలుపు తీసుకొని పెద్ద ఎత్తున విద్యార్థులను కదిలించి ప్రగతి భవన్ ముట్టడి చేస్తామని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు సరిత, నిలవతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధారి మైసమ్మ జాతర మొదలు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

ఆదివాసుల ఆరాధ్య దైవం అయినా గాంధారి మైసమ్మ జాతర మొదటి రోజు ప్రారంభమైనది భీమన్న దేవుడి పూజలో భాగంగా గోదావరి జలాలతో పుణ్య స్నానం పూజలకై బయలుదేరి శుక్రవారం సాయంత్రం భీమన్న దేవుడికి పూజలు నిర్వహించారు. ఈ జాతరలో ఏర్పాటులో భాగంగా కేతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్, మందమర్రి మున్సిపాలిటీ సిఐ, రామకృష్ణాపూర్ ఎస్సై, క్యాతన్ పల్లి 9వ వార్డు కౌన్సిలర్ పారిపెల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీ

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి మండలం చిర్రకుంట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ నల్లా భాగ్యలక్ష్మీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చిర్రకుంట సర్పంచ్ కొమురయ్య దగ్గరుండి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించడం జరిగింది. గ్రామంలో 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరిని కంటి పరీక్షలు చేసుకోవాలని ముందుగానే గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంగ, జెడ్‌పిటిసి వేల్పుల రవి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నసీరుద్దీన్, సంజీవరావు వివిధ గ్రామ సర్పంచులు, సిహెచ్‌ఓ గంగాధర్, హెల్త్ అసిస్టెంట్ మౌలానా, కుమారస్వామి, సెక్రటరీ శిరీష, ఏఎన్ఎంలు గ్లోరీ, రాజేశ్వరి, ఆశ వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంగంపేటలో ఘనంగా పెద్దమ్మ కల్యాణం

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండలం రంగం పేటలో శుక్రవారం పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణం ఘనంగా జరిగింది. బైండ్ల కళాకారుల నృత్యాల మధ్య మహిళలు మంగళహారతులు, బోనాలతో ఊరేగింపు తీశారు. ఆలయం వద్దకు డప్పుచప్పుళ్లు, యువకుల నృత్యాలతో చేరుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణాన్ని జరిపించారు. అనంతరం గావు కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తుల హాజరయ్యారు. అమ్మవారికి భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, టెస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు, భారాస జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీటీసీ కళావతి, ఎంపీపీ భూల, ఏఐబీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సురేష్‌నాయక్, భారాస మండలాధ్యక్షుడు రాజిరెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు కళ, సర్పంచి లింగం, ఎంపీటీసీ రేణుక తదితరులు మొక్కులు చెల్లించుకున్నారు.

# మంచిర్యాల వార్త

## మందమర్రిలో ఘనంగా నృత్య కళా మహోత్సవం

**-కళాకారులకు పురస్కారాలు అందజేసిన జిల్లా పరిషత్ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మీ**

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి సిఈఆర్ క్లబ్‌లో తెలంగాణ సంగీత నాటక అకాడామీ సౌజన్యంతో టాలెంట్ ఆన్స అకాడామీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా సాంస్కృతిక సమైక్య సంయుక్తంగా నృత్య కళా మహోత్సవం 2023 కార్యక్రమం శుక్రవారం రోజున హట్టహాసంగా సాగింది. ప్రోగ్రాం నిర్వాహకులు సునార్కర్ రాంబాబు ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన కళాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిధులుగా జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీ, బుల్లితెర డైరెక్టర్, ప్రొడ్యూసర్ నాగబాల డి.సురేష్ కుమార్, నేతకాని మహర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం పోషం, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుర్గం రాజేష్ తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకుడు అంతడుపుల నాగరాజు, వైయస్సార్ టిపి జిల్లా అధ్యక్షుడు చెన్నూరు నియోజకవర్గం ఇంచార్జి దుర్గం నగేష్, గ్రాండ్ మాస్టర్ జూపాక గోపి, అకాడమీ సలహాదారులు గుడికందుల రమేష్, మాయ రమేష్ హాజరయ్యారు. నృత్య కళాకారులకు నాట్య మయూరి పురస్కారం, నృత్య గురువలకు నృత్య కళా రత్న పురస్కారం, సంగీతం కళాకారులకు సంగీత స్వర్గాన పురస్కారం, సంగీత గురువులకు సంగీత స్వర రత్న పురస్కారాలు అందజేశారు.

## ట్రస్మా మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో క్రీడల పోటీలు

మంచిర్యాల, ప్రభాతవార్త



క్రీడలతో సర్వతోముఖాభివృద్ధి క్రీడలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతున్నాయని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డిలు అన్నారు. ట్రస్మా మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రీడల్లో క్రీడ పోటీల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన మనస్సు శరీరం ఆరోగ్యంగా ఉంటేనే మంచి నిర్ణయాలు తీసుకోగలుగుతామని అన్నారు. క్రీడల వలన శారీరక దృఢత్వం మానసిక దృఢత్వం నైతిక సామాజిక దృఢత్వం పెరిగి ఒత్తిడిని తట్టుకోగలిగే శక్తి సామర్థ్యాలు ఆత్మవిశ్వాసం ఏకాగ్రత పెరుగుతాయని పేర్కొన్నారు. ట్రస్మా ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం శుభ పరిణామం అని ప్రైవేటు పాఠశాలలు కేవలం విద్యకే పరిమితం కాకుండా ఆటల పోటీలలో పిల్లల్ని వారి నైపుణ్యతను వెలికి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని వారు అభినందించారు. రానున్న కాలంలో ట్రస్మా ఆధ్వర్యంలో ఒక క్రీడల క్యాలెండర్ ఇయర్‌ను తయారు చేసి మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ రావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వొడ్నాల శ్రీనివాస్, సోషల్ వెల్ఫేర్ పర్సనల్ డైరెక్టర్ దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి శరత్ కుమార్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మచరణ, దామెర సిద్దయ్య, కె.ప్రవీణ్ కుమార్, శ్రీ ఉషోదయ కరస్పాండెంట్ వై. బాలాజి, జిల్లా జాయింట్ సెక్రటరీ చంద్రమోహన్ గౌడ్,, స్పోర్ట్స్ సెక్రటరీ పెంచాల శ్రీధర్, పట్టణ అధ్యక్షులు ఉస్మాన్ పాషా, ఉప్పలయ్య, విక్రమ్ రావు పాల్గొన్నారు.

# జామ్ రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యార్థిని అనుమానస్పద మృతి

- పాఠశాలలో పనిచేయని సీసీ కెమెరాలు
- గుండెపోటుతో మృతి అని ప్రిన్సిపాల్
- కాదని వారిస్తున్న కుటుంబీకులు
- జామ్ హాస్టల్ ముందు పలు సంఘాల నాయకుల ఆందోళన

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని జామ్ గ్రామంలో గల రెసిడెన్షియల్ స్కూల్‌లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని మహిత అనుమానస్పదంగా మృతిచెందిందని విద్యార్థిని కుటుంబీకులు తెలిపారు. ప్రిన్సిపాల్‌కు నర్సుకు మద్యవాదనలు చూస్తుంటే విద్యార్థిని ఎలా మృతిచెందిందో అనేది అనుమానాలకు తావిస్తోందని వారు పేర్కొన్నారు. శుక్ర వారం రోజు ఉదయం ఉన్నట్లుండి విద్యార్థిని మహిత గుండె పోటుకు గురై మృతి చెందిందని ప్రిన్సిపాల్ చెప్పారని, విద్యార్థిని బంధువులు మాత్రం అనుమానాలు వ్యక్తం చేస్తు మహితకు ఎలాంటి అనారోగ్యం లేదని, గుండెపోటు రాలేదని, వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అలాగే పాఠశాలలో ఉన్న సీసీ కెమెరాలు కూడా పనిచేయడం లేదని మండిపడ్డారు. విద్యార్థిని తండ్రి మాట్లాడుతూ ఇంత చిన్న వయస్సులో గుండెపోటు రావడమేంటని, ఇందుకు యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థులను చూసుకునే నర్స్ ఉన్నప్పుడు గుండెపోటు అంటే ఎలా నమ్మాలి అంటూ సోన్ మండలం పాక్‌పట్ల గ్రామానికి చెందిన విద్యార్థిని తండ్రి ఇప్ప భూమేష్ ఆరోపించారకు. పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారిని వెంటనే సస్పెండ్ చేయాలని బంధువులు మండిపడ్డారు. విద్యార్థిని మృతదేహాన్ని నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.







జామ్ రెసిడెన్షియల్ పాఠశాలముందు పలు సంఘాల ఆందోళనలు

జామ్ రెసిడెన్షియల్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని మహిత గుండెపోటుతో మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న పలు సంఘాల నాయకులు ఏబీవీపీ, పిడిఎస్‌యు, ఎస్‌ఎఫ్‌ఐ, బీజేపీ నాయకులు విద్యార్థిని మృతి అనుమానస్పదంగా ఉందంటూ స్కూల్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆందోలన చేస్తున్న వారిని పోలీసులు అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

**పోస్టుమార్టం రిపోర్టుబట్టి కేసు నమోదుచేస్తాం : డీఎస్పీ జీవన్‌రెడ్డి**

పోస్టుమార్టం రిపోర్టు బట్టి విద్యార్థిని ఎలా మృతిచెందిందో అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ జీవన్‌రెడ్డి అన్నారు. విద్యార్థిని మృతదేహాన్ని నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

# అధికారులు ఉదయం ఫీల్డ్‌లో ఉండి అన్ని హాస్టల్స్‌ను సందర్శించాలి

- జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి

నిర్మల్, ప్రభాతవార్త :

జిల్లా అధికారులు ఉదయం ఫీల్డులో ఉండి అన్ని హాస్టల్స్‌ను సందర్శించి, పరిశీలించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం మినీ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆయాశాఖల అధికారులతో మాట్లాడుతూ ఉదయం హాస్టల్స్‌ను సందర్శించి బ్రేక్‌ఫాస్ట్, డిన్నర్‌చేసి ఫుడ్ క్వాలిటీ ఎలా ఉందో చూడాలని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా, మెనూ ప్రకారం భోజనం ఇస్తున్నారా, ప్రతీరోజు హాస్టల్ విజిట్ చేసి పిల్లలతో మాట్లాడాని అన్నారు. ఏమైన సమస్యలు ఉంటే అడిగి తెలుసుకోవాలని, రిపేర్ వర్క్స్ పూర్తి చేయా లన్నారు. సానిటేషన్ బాగుండాలని, టాయిలెట్స్, కిచెన్ స్టోరేజీ పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్య సమస్యలపై దృష్టి సారించాలన్నారు. అనారోగ్యబారిన పడిన విద్యార్థులపై శ్రద్ధ కనబర్చాలని అన్నారు. ఏరోజు పని ఆరోజే పూర్తి చేయాలన్నారు. పెండింగ్‌లోఉండరాదని స్పష్టం చేశారు. సఖి కేంద్రాల ద్వారా అంగన్‌వాడీ టీచర్లకు చట్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. సఖి కేంద్రం ద్వారా 108 పోస్టర్ అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో ఏర్పాటు చేయాలని, సఖి డ్రాపౌట్ పిల్లలను గుర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్ మున్సిపల్ ఆఫీస్‌ని ముట్టడించిన కాంగ్రెస్ నాయకులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే మాస్టర్‌ప్లాన్‌ను వెంటనే రద్దు చేయాలని ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటి చైర్మెన్ మహేశ్వర్‌రెడ్డి బాధిత రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్మల్ మున్సిపల్ కార్యాలయాన్ని శుక్రవారం రోజు ముట్టడించారు. పోలీసులు అతిగా ప్రవర్తించి నిరసన తెలుపుతున్న మహేశ్వర్‌రెడ్డిని, కాంగ్రెస్ నాయకులను అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా, ప్రజలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారన్నారు. నిర్మల్‌లో మాస్టర్ ప్లాన్‌ను వెంటనే రద్దు చేయాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. మాస్టర్‌ప్లాన్ పేరుతో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తన బంధువుల అక్రమ భూములను సక్రమం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. సోఫీనగర్‌లో సర్వేనెంబర్ 254, 255, 256 అలాగే సర్వేనెంబర్స్ 234,235 పి.గంగారెడ్డికి చెందిన భూమిని ఇప్పుడు మాస్టర్‌ప్లాన్ పేరుతో కమర్షియల్, రెసిడెన్షియల్ జోన్‌లోకి, రెసిడెన్షియల్ జోన్‌లో ఉన్న భూములను గ్రీన్ జోన్‌లోకి, రెసిడెన్షియల్ జోన్‌లో ఉన్న కొన్ని భూములను ఇండస్ట్రియల్ జోన్‌లోకి ఇష్టానుసారంగా మారుస్తున్నారని ఆరోపించారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ విరుద్ధ ప్రకటనలు చేస్తూ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికే మున్సిపల్ మాస్టర్‌ప్లాన్‌పై ప్రజలు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతులు, సామాన్య ప్రజలకు నష్టం కలిగించేలా చేస్తున్న డ్రాఫ్ట్‌ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.

## నిర్మల్ వార్త



# సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి

నిర్మల్, ప్రభాతవార్త :



సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి శుక్రవారం రోజు జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సముదాయ భవన నిర్మాణం పనులను అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి పరిశీలించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేవిధంగా బ్లాకుల వారీగా పూల మొక్కలను నాటాలని, భవన ఆవరణలో పూలు, పండ్ల మొక్కలను నాటి సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ పచ్చదనంతో నిండిపోయి కళకళలాడుతూ కనిపించాలని అన్నారు. రహదారుల నిర్మాణం, సివిల్, గ్రౌండింగ్, కాంపౌండ్ వాల్, లిఫ్ట్ పనులు పూర్తి చేయాలని అన్నారు. భవనంలోని అన్ని గదులకు తాగునీరు అందేవిధంగా పైప్‌లైన్లు ఏర్పాటు చేయాలని, టాయిలెట్స్ ఏర్పాటుచేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులన్ని పూర్తి చేసి సిద్ధం చేయాలని అన్నారు. నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బంగల్‌పేట్, నాగనాయిపేట్‌లలోని డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణంను పరిశీలించి మార్చి 1లోగా పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట డిఆర్‌వో లోకేష్, ఆర్డీవో స్రవంతి, ఆర్‌అండ్‌బి అశోక్, ఈఈపిఆర్ శంకరయ్య, డిసివో శ్రీనివాస్, హార్టికల్చర్ శ్యామ్‌రావు రాథోడ్, తదితరులు ఉన్నారు.

# గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి

ముధోల్, ప్రభాతవార్త :



గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని డివిజినల్ పంచాయతీ అధికారి (డిఎల్పీవో) శివకృష్ణ అన్నారు. శుక్రవారం తానూర్ మండలంలోని జవుల(బి) తొండాల గ్రామాల్లో పర్యటించి పలు పారిశుద్య పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. సెగ్రిగేషన్ షెడ్, నర్సరీ, ప్లేగ్రౌండ్, ప్రకృతి వనం, వైకుంఠ దామం తదితర పనులను పరిశీలించారు. గ్రామాల్లో తడి,పొడిచెత్త సేకరణ, రోడ్లను శుభ్రపర్చడం, నిల్వ ఉన్న మురికినీటి తొలగింపు పనులు, బ్లీచింగ్ పౌడర్, కాలనీల్లో చెత్త చెదారాన్ని సేకరించాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నా భోజన పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేడు మన ఊరు మన బడి పాఠశాల ప్రారంభం






**- హాజరు కానున్న మంత్రి కొప్పుల ఈశ్వర్**

**పాలకుర్తి, ప్రభాతవార్త:** మండలంలోని జిడినగర్ గ్రామ పంచాయతీలో కొత్తగా 13.5లక్షల వ్యయంతో నిర్మించిన మన ఊరు మన బడి పాఠశాలను శనివారం మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రారంభించనున్నారు. జిల్లా వ్యాప్తంగా కొత్తగా పలు మండలాల్లో మన ఊరు మన బడి పాఠశాల నిర్మాణాలను చేపట్టారు. మండలానికి రెండు పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా ఎంపిక చేసి మన ఊరు మన బడి నిధుల ద్వారా పాఠశాలల నిర్మాణాన్ని చేపట్టారు. మండలంలో జిడినగర్‌తోపాటు బసంతనగర్‌లో కూడా మన ఊరు మన బడి పాఠశాల నిర్మించారు. అయితే బసంతనగర్‌లో చేపట్టిన పాఠశాలకు సంబంధించి ఇంకా కొన్ని పనులు మిగిలి ఉండటంతో కేవలం జిడినగర్ పాఠశాలను మాత్రమే నేడు మంత్రి ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగానే పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆకట్టుకునే రంగులు వేసి పాఠశాలను అందంగా ముస్తాబు చేశారు. మండల ప్రత్యేకాధికారి కొత్తగా బాధ్యతలు చేపట్టిన జిల్లా అటవీ శాఖ అధికారి శివన్న, ఎంపిడిఓ లలితతో కలిసి ప్రారంభోత్సవ పనులను పర్యవేక్షించారు. శనివారం మధ్యాహ్నం మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా పాఠశాల ప్రారంభం జరుగనుంది.

## కలెక్టర్‌ను కలిసిన మెడికల్ అండ్ హెల్త్ జెఎసి సభ్యులు



**జగిత్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం నూతన కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల జిల్లా మెడికల్ అండ్ హెల్త్ జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసి సభ్యులు. ఈ కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఏనుగంటి రాజేశం, ప్రధాన కార్యదర్శి ఆయిల్ల సత్యనారాయణ, ఇల్లెందుల రాజగోపాల్, కుతుబుద్దీన్, వెంకటరమణ, కృష్ణ, తిరుపతి, నదీం, శంకర్, మల్లేషం, మమత, మధురిమ, శైలజ, పండరినాత్, రమేష్, కుమార్ పాల్గొన్నారు.

## సిపిని కలిసిన నాయకులు



**చొప్పదండి ప్రభాతవార్త:** కరీంనగర్ పోలీస్ కమీషనర్‌గా నూతనంగా బాద్యతలు స్వీకరించిన సుబ్బారాయుడును పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ మేరకు చొప్పదండి పట్టణ బిఆర్ఎస్ అద్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, హైకోర్టు న్యాయవాది సుధాకర్, కొలిమికుంట గ్రామ నాయకులు తిరుపతి, తదితరులు కలిసి సిపికి పుష్పగుచ్ఛం అందించారు. ఆయన హయంలో శాంతిభద్రతలు పకడ్బందిగా అమలు అవుతాయని వారు తెలిపారు.

## ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు కూర రగోత్తము రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్ రెడ్డి, బోయినపెల్లి ఆనందరావు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం శాలువాతో సత్కరించారు. 2023 పిఆర్‌టియు డైరీ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27 నుండి ప్రారంభమైన ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల ప్రక్రియ సజావుగా జరిగేందుకు ఉపాధ్యాయ సంఘాలు సహకరించాలని అదేవిధంగా మన ఊరు మన బడి పనులు వేగవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ పిఆర్టీయు ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## స్పీకర్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ కవిత

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శుక్రవారం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఛాంబర్‌లో ఎమ్మెల్సీ కవితతో కలిసి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ సిటిజన్స్ రక్షణకు ప్రాధాన్యమిస్తాం : జిల్లా ఎస్పీ భాస్కర్



**జగిత్యాల,ప్రభాతవార్త :** సీనియర్ సిటిజన్స్ రక్షణకు మరింత ప్రాధాన్యమిస్తామని జిల్లా ఎస్పీ భాస్కర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ప్రతినిధులు కొత్తగా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన భాస్కర్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ సిటిజన్స్ చట్టం అవగాహన పుస్తకాన్ని ఎస్పీ ఆవిష్కరించారు. ఎస్పీకి సినియర్ సిటిజన్స్ సమస్యలపై హరి అశోక్ కుమార్, జిఆర్ దేశాయ్‌లు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ వయోవృద్దుల సంరక్షణ బాధ్యత పిల్లలదేనని, వేదింపులకు, నిరాదారణకు గురిచేసిన వారు వయోవృధ్దుల పోషణ, సంరక్షణ చట్టం ప్రకారం శిక్షార్హులేనన్నారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యవర్గ ప్రతినిధులు సీనియర్ సిటిజన్లపై వేధింపులు, రక్షణ సమస్యలు వచ్చినా ఫిర్యాదు చేస్తే తగు చర్యలు పోలీసు శాఖ పరంగా తీసుకుంటామని తగు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్, గౌరవ సలహాదారు మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాద్యాక్షులు పిసి హన్మంతరెడ్డి, ఎండి యాకూబ్, పట్టణ కార్యదర్శి మానాల కిషన్, నాయకులు డిండిగాల విట్టల్, అశోక్‌రావు, యూసుఫ్, సత్యనారాయణ, కొండాపూర్ యాకూబ్, వి.ప్రకాష్, జిల్లా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**

**- 16 సీసీ కెమెరాలను ముస్తాబాద్ ఎంపీపీ, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించిన జిల్లా ఎస్పీ**

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన కూడళ్ల వద్ద, ప్రధాన రహదారులతో నూతనంగా ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలను పోలీస్‌స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ప్రారంభించారు. ముస్తాబాద్ పోలీస్ స్టేషను సందర్శించి స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డులను, 5ఎస్ అమలు తీరు, ఫంక్షనల్ వర్టికల్స్, పోలీసు సిబ్బంది పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలు, పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న నేరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి గ్రామంలో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంతాలలో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించే అవకాశం ఏర్పడుతుందని, ఒకవేళ దొంగతనం జరిగినా సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పెట్టుకోవచ్చని చెప్పారు, నిఘా నేత్రం నీడలో నేరాల నియంత్రణపై పోలీసుశాఖ ప్రత్యేక దృష్టిసారించింది అన్నారు. అనంతరం పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీసుల లక్ష్యమని పోలీసులు విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సమర్ధవంతమైన సేవలను అందించాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం పొందేలా చేయాలని తెలిపారు. విలేజ్ పోలీసు ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో వెళ్లి ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ పై అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. 100 డయల్ ఫిర్యాదుల పట్ల వేగవంతమైన స్పందన ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పోలీస్ స్టేషన్ పరిధిలో బిట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ ఎంపీపీ శరత్‌రావు, సీఐ ఉపేందర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, సర్పంచ్ గాండ్ల సుమతి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



